నవశక్తి

Vol. 1, no. 5

(Jan. 12, 1938)

రాజమండ్రి, 1938

Record no. 682

Navaśakti

Vol. 1, no. 5

(Jan. 12, 1938)

Rājamaṇḍri, 1938

Record no. 682

NAVASAKTI అణా Telugu Weekly

నవశక్తి

కార్మిక కర్షకులారా! ఏకముగండు!!

సాలు చందా 3-0-0 ప్రచురణ: ప్రతిబుధవారం సంపాదకుడు: మద్దూరి అన్నపూర్ణయ్య

సంపుటం ౧ } రాజమండ్రి 12—1—38 { సంచిక ౫

★ కామ్రేడ్ సకలత్ వాలా ★

టీ కాలక్షేపన్ ఫీకి

[ఘాటే]

సకలత్ వాలా

[తుమ్మల]

ఇదికథకాదు

[చంద్రం]

స్త్రీలు: రాజకీయాలు

[మీరాబాయి]



జనవరి 16

సకలత్ వాలా స్మారకదినం.

విద్యార్థిలోకం

[నారాయణదాసు]

నేటిప్రపంచం

అగ్నిపరీక్ష

ఇంకా

రైతుల కూలీల

గురించి ఎన్నో...

జిల్లా రాజకీయ మహాసభ.

[illegible] జిల్లా 45వ రాజకీయ మహాసభ [illegible] 23 తేదీలలో [illegible] జరిగినది.

[illegible] పట్టాభిగారు అధ్యక్షత [illegible]. [illegible] ప్రారంభోత్సవం [illegible]. [illegible] మూర్తిగారు స్వాగత [illegible].

[illegible] తిరునాళ్ల [illegible], కాంగ్రెసు ప్రభుత్వము, ఖద్దరు, నిర్మాణకార్యక్రమం, అస్పృశ్యత, హిందూమహమ్మదీయ, కార్మిక కర్షక సమస్యలు మద్యపాననిషేధం, స్త్రీ స్వాతంత్ర్యం, మొదలగు అనేక విషయాలపైన మాటలాడారు.

[illegible] గారు కాంగ్రెసు మంత్రివర్గం, [illegible] గురించి [illegible] మాటలాడారు.

[illegible] "యుద్ధ సంపూర్ణ ప్రూప్యం జరిగిన అనేక [illegible]. 1894 నాటి [illegible] నాలో [illegible] విమర్శ చేసుకో [illegible]; [illegible] సంధులు [illegible] చేసుకో [illegible]; [illegible] స్వాతంత్ర్య 1870 [illegible] జపాను [illegible]; [illegible] చీనా కోల్పోయెను. 1900 సంవత్సరంలో [illegible] [illegible] 1900–1911 [illegible]; [illegible] చీనా [illegible] 1912 లో [illegible]; 1925 లో చీనాదేశంలో కమ్యూనిజం [illegible]; [illegible] 1935 [illegible]; 1931 32 లో [illegible] జపాను [illegible]. [illegible] [illegible] చీనా [illegible] గా [illegible].

1935 లో [illegible]; [illegible] యుక్త రాష్ట్రములు ప్రభుత్వము చీనాలో [illegible] ప్రభాణము [illegible] స్థాపించబడెను; అకస్మాత్తుగా 1937 లో చీనామీద జపాను [illegible] యుద్ధం [illegible] కాల [illegible] గాఢమైనది. యుద్ధానికి [illegible] గనుకనే [illegible], [illegible] అనేక [illegible] చీనా [illegible]; [illegible] చీనామీద [illegible] కన్ను వేశారు. [illegible] తయారుచేసిన [illegible] దినుసులఅమ్మకం [illegible] [illegible] చీనామీద కన్ను వేశారు ఇంగ్లండు చీనాలో పెద్ద పెట్టుబడులు పెట్టి [illegible] సంపాదించాలని చూస్తున్నది; అందుకే ఇంగ్లండు [illegible] చేస్తూ ఇంగ్లండు [illegible] చేయి [illegible]. [illegible] వ్యాపారాన్ని [illegible] చీనాను [illegible] ఫలము [illegible] సాగించింది. [illegible] 1937 సంవత్సరం జులై నెల మొదటి వారంలో జరిగింది. [illegible] ఇంగ్లండును [illegible]. [illegible] (8—7—37) చీనా [illegible] యుద్ధం మొదలైంది. జపానుకు ఇంగ్లండంటే [illegible] అమెరికామీదవున్న [illegible] అందరకు తెలిసినదే.

తీర్మానాలు

54 తీర్మానములు ఆమోదింప బడినవి. ముఖ్య తీర్మానములు ఆంధ్రరాష్ట్రం [illegible], [illegible] రద్దుచేయాలని, 124 ఎ [illegible] రద్దుచేయాలని, [illegible] సి. ఐ. డి లు [illegible], [illegible] [illegible], [illegible] నిరోధించాలని జపాన్ వస్తువుల బహిష్కారం, [illegible], ముఖ్యమైన [illegible] ముఖ్యతీర్మానాలు [illegible].

హరిజన యువజన సభ.

ది 26-12-1937 న సాయంత్రం 6 గంటలకు రామచంద్రపురం [illegible] మ. రా. శ్రీ బి. వెంకన్న బి. ఎ. గారి అధ్యక్షతను హరిజనయువజనసభ సమావేశమైనది. సుమారు 50 మంది యువకులు హాజరైరి.

ప్రారంభమున [illegible] గారు ప్రస్తుతము నిమ్నజాతి అనుభవించుచున్న బాధలు [illegible], [illegible] తినగట్టుయు లేదనియు [illegible] సంఘములు [illegible] స్థాపించవలెననియు, కార్మిక బాలబాలికలకు ఉచితవిద్య నేర్పించు ప్రయత్నములు చేయవలయుననియు విద్యతోబాటు చేతిపనులు నేత [illegible], [illegible], [illegible], [illegible] అల్లుట, కమ్మరము. [illegible] వ్యవసాయము [illegible] చేతిపనులు నేర్పించవలయుననియు అందుకు [illegible] హరిజనయువకులందరు ప్రోత్సాహము చేయవలెననియు, [illegible] ప్రబలమైన [illegible] సంఘముల ద్వారా [illegible] నిర్మూలించవలెనని నుడివిరి.

వీరి తరువాత రెడ్డి కామయ్యగారు. మాట్లాడుచు నిమ్నజాతులలో [illegible], కార్మికాభివృద్ధి [illegible] అందులకు [illegible] చేయుట [illegible] ప్రతిపల్లెలో పంచాయితీ నేర్పరిచి [illegible] చేయవలయుననియు, మనవు [illegible], [illegible] కార్మిక [illegible] చేయవలెననియు, అప్పుడు గాని మనజాతికి [illegible] ఉపన్యాసమిచ్చిరి.

[illegible] నిమ్నజాతిలో విద్య [illegible] జాతికి [illegible] జాతికి [illegible] [illegible] చేయుటకు గవర్నమెంటు తీర్మానములద్వారా [illegible], గవర్నమెంటు చేయవలసిన [illegible] చాల [illegible] i [illegible] ii ఉచితవిద్య నేర్పించుట, iii గృహములు లేనివారికి గృహములిచ్చుట, iv [illegible] సంఘములు నెలకొల్పి మొదలగు వని నెలకొల్పి పని చేయవలయుననియు, వాటియొక్క ఉపయోగముల గూర్చి విపులముగా వివరించిరి. పిమ్మట యీ దిగువ తీర్మానములు చేయుబడినవి.

i మద్రాసు ప్రభుత్వమువారు నిమ్నజాతుల అభివృద్ధికి ప్రత్యేకబడ్జెట్టు ఏమియు లేదని కనుబడుచున్నది తెలుపుచు రాబోవు అసెంబ్లీసమావేశములోనైన నిమ్నజాతికొరకు తగుసహాయము చేయుదురనియు కోరుచున్నారు.

ii మద్రాసురాష్ట్ర అసెంబ్లీ హరిజన ఎం. ఎల్. ఏ. లు ఏవిధమైన అలజడి చేయనందుకు కనుబడుచున్న తెలుపుచు ఇకనైనను శ్రద్ధ తీసుకొందురని హెచ్చరించుచున్నారు.

iii ఆంధ్రరాష్ట్ర నిర్మాణమునకు యువకులందరు త్వరలో కంకణం కట్టవలెననియు అఖిలాంధ్రహరిజనులు ఆంధ్రరాష్ట్రనిర్మాణము అత్యవసరమనియు తీర్మానించడమైనది.

iv [illegible] హరిజన యువకులు [illegible] తీవ్రప్రచారము చేయవలెనని ఈ సభవారు హెచ్చరించుచున్నారు.

v మద్రాసుప్రభుత్వమువారు పెట్టు [illegible] బిల్లువల్ల వ్యవసాయకార్మికులకు యేవిధమైనలాభము లేదనియు, ఆ బిల్లు కార్మికులకందరకు ఉపయోగపడునట్లు మార్పుచేయవలెనని ప్రభుత్వమువారిని కోరుచున్నారు.

[illegible] సోదరులకు

"తిండి, పాలను. స్వాతంత్ర్యము,
శాంతి కావాలి"!

మనకోర్కెలు:—

1. మగవాళ్ళకి 8 అణాలు, స్త్రీలకు 6 అణాలు రోజుకూలి యివ్వాలి.

2. రోజుకు 8 గంటలకు యెక్కువ పనిచేయించరాదు.

3. వెట్టిచాకిరి నిరోధించాలి.

4. మనపిల్లలకు వసతిగృహాలను ప్రభుత్వమువారు యేర్పాటుచేసి ఉచితనిర్బంధ విద్యనిస్తూ పిల్లలకి తిండి బట్ట యిస్తూ చేతిపనులు నేర్పించాలి.

5. [illegible] రోజుల్లో కూలీలకి పనిచూపించి వాళ్ళ [illegible] కల్పించడంలో ప్రభుత్వం బాధ్యత వహించి భీమా సహకార సంఘములు యేర్పాటు చేయవలెను.

6. చిన్నపిల్లలచేత కూలిగాని, పాలేరుతనంగాని చేయించరాదు.

7. అక్రమములను, నీచముగా చెంచబడు కలాచారములు, వ్యక్తిస్వాతంత్ర్యాన్నరికట్టే యితర మూఢాచారాలు, హెచ్చువడ్డీలు నిషేధించాలి.

ఆదిఆంధ్ర బోర్డింగ్ హోమ్,
రామచంద్రపురము.

మరబియ్యమే మరణకారణము

మేము సుమారు 5 సంవత్సరములనుండి మంచిరకముల పాత ధాన్యము దంపించి స్వల్పలాభమునకు విక్రయించుచున్నాము. మా యొద్ద నిత్యము పెక్కు పనివాండ్రు బియ్యము తయారు చేయుచుందురు. ఆరోగ్యవంతులుగ నుండదలచిన దంపుడు బియ్యమును వాడవలెనన్న సంగతి యెల్లరకు విదితమే. ఒకసారి మాదంపుడు శాలకు దయచేసి, మా బియ్యమును వాడిచూచిన నమ్మకమైనట్టియు శ్రేష్ఠమైనట్టియు దంపుడుబియ్యమని తమకే విశదమగును. మాటతో మోసపుచ్చుట మా మతము కాదు.

అభిప్రాయము!

ఫ. సూర్యనారాయణమూర్తి. దంపుడుబియ్యము వ్యాపారస్తులు. చాలకాలం వారి బియ్యము నేను వాడితిని. చాల బాగున్నవి.

(Sd) మీనాక్షీసుందరమ్
మ్యునిసిపల్ హెల్తు ఆఫీసర్, రాజమండ్రి

ఫణిడిపాటి సూర్యనారాయణమూర్తి అండ్ బ్రదర్స్.
దంపుడుబియ్యం వ్యాపారస్తులు
రంగాచారి రోడ్డు, ఇన్నీసుపేట
రాజమండ్రి

షాపూర్జీ సకలత్‌వాలా

తుమ్మల వెంకటరామయ్య

రెండు సంవత్సరాల క్రిందట, 1936 జనవరి 16వ తేదీన, బ్రిటిష్ హిందూదేశ కార్మికవర్గ ఉద్యమాలు, ఒక ధీరుని—గర్వింపదగిన ఒక శూరుని షాపూర్జీ సకలత్‌వాలాను, పోగొట్టు కొనినయ్.

హిందూదేశంలో గాని, బ్రిటన్‌లో గాని, పీడిత ప్రజాసామాన్య హృదయాలలో — దీప్తితారలా వెలిగాడు. హిందూదేశ స్వాతంత్ర్యం అన్నా, కార్మిక వర్గ విముక్తి అన్నా, అతనికి అలసట లేదు. కార్మికోద్యమం కోసరం భగభగా మండిన, అతని జీవితం, 62 ఏండ్ల ప్రాయంలో అంతమయింది.

సకలత్‌వాలా ఉన్న కుటుంబంలో పుట్టాడు. హిందూ దేశంలోని కల్లా పెద్దదైన తాతా కర్మాగారానికి పునాదివేసిన, తాతా సోదరి అతని తల్లి. అతని చిన్నతనంలో, తన కుటుంబ, కర్మాగారంలో పని చేశాడు. అతడు గొప్ప వర్తకుడు, కోటీశ్వరుడు అవుతాడని అందరి కోరిక, తలంపు. కాని సాక్ తత్వం వేరు. హిందూదేశ స్వాతంత్ర్యం అంటే చిన్నతనంనుంచీ, ఉబలాట పడేవాడు. బ్రిటిష్ అధికారులు, అతని వాతావరణం మార్చమని, "గుడ్ బాయ్"గా చేయండని, తాతాకు సలహానిచ్చారు.

అందుకని 1905 లో లండన్ ఆఫీసులలో పని చేసేందుకు, యువకుడైన సాక్‌ను పంపించారు. అతని కుటుంబం, నేషనల్ లిబరల్ క్లబ్బులో మెంబరుగా, చేసింది సకలత్‌ను. ఆహా! ఎలాంటి ప్రదేశం బుజ్జగించడానికి! ఒక వారం కాబోలు బాగానే గడిచిపోయింది. ఒకరోజున లార్డ్ మోర్లే—"హానెస్టు జాన్"ను కలిసి కొన్నాడు. అతడు హిందూదేశ స్నేహితుడని చెప్పుకొనేవాడు. సకలత్‌వాలా, ఎంతో ఉత్సాహంతో మోర్లేను కలిసికొన్నాడు. కాని అతని హిందూదేశ స్నేహం, ఇండియాను సామ్రాజ్యవాదానికి వ్రేలాడగట్టాలని చెప్పడంతో బోధపడింది. వాగ్వాదం యుద్ధంలోకి దిగింది. చివరికి, ఆ క్లబ్బు తలుపులు తన్నడంలోకి దిగింది. మళ్లా సాక్ రాలేదు. కొన్ని యేండ్లు జరిగాక ప్రేక్షకుడుగా కాబోలు, ఆ క్లబ్బులో కాలు పెట్టాడు.

సకలత్‌వాలాకు, హిందూదేశ స్వాతంత్ర్యం, కార్మికోద్యమంలోనే కన్పించింది. కొద్ది రోజులలోనే, అతడు ఇంగ్లండులోని, ఇండిపెండెంటు లేబరు పార్టీలో చేరాడు. అక్కడ ఎపుడూ తీవ్రవాదులలో కలిసి పనిచేస్తుండేవాడు. రష్యా విప్లవం అతన్ని ఉద్రేకపరచింది. ఇండిపెండెంటు లేబరులో ఉండియే 3 వ అంతర్జాతీయ కమ్యూనిష్టుపార్టీకి సహాయంచేయ ప్రయత్నించాడు. కొన్నాళ్ళకు, లేబరుపార్టీలో ఉండటం, అతనికి అసాధ్యమయింది. కొంతమంది విప్లవకారులతో గలిసి, దానిని విడిచిపెట్టి పోయాడు. కమ్యూనిష్టు పార్టీలో చేరాక, అతని ప్రతిభ, ఉత్సాహం, ప్రపంచానికి చూపెట్టాడు.

అతని ప్రతిభతోకాటు, వాగ్ధోరణి కూడ అద్భుతమైంది. అతడన్ని విషయాలలో అందెవేసినచేయి. అతని బుద్ధిసూక్ష్మత అటువంటిది.

సకలత్‌వాలా, అనేక విషయాలలో, అతని స్నేహితులతో, అభిప్రాయభేదం కల్గియుండేవాడు. ఒక గంటకాదు, దినం కాదు, వారాల కొలది అతడు వాదించేవాడు. ఏదైనా ఒక నిశ్చయానికి సకలత్‌వాలా వచ్చాడంటే, ఎలాంటి పరిస్థితులైనాసరే, లెక్కచేయకుండా చేసేవాడు.

1922 లో పార్లమెంటు మెంబరుగా వచ్చాడు. 1923 లో మొదటిసారికంటె ఎక్కువ ఓట్లువచ్చినా, లిబరల్‌టోరీల సఖ్యతవలన, ఓడిపోయాడు. 1924 లో మళ్లా మెంబరయాడు.

పార్లమెంటులో ఉన్నన్నాళ్లు, కార్మిక సిద్ధాంతాలతో, అన్ని వలసదేశాల ప్రజాసామాన్యంకోసరం, ఎడతెగని పోరాటంసల్పాడు. 1926 లో, జనరల్ స్ట్రయిక్ వచ్చినపుడు, సామ్రాజ్యవాదతత్వం బయిట పడింది. మే 2 వ తేదీన—సమ్మెలో అరస్టుచేశారు సకలత్‌వాలాను. మే డే నాసంగిన ఉపన్యాసం కోసరం అతన్ని విచారించారు. మేజస్ట్రీటు అతన్ని పూచీ ఇవ్వమన్నాడు. "నేటి పరిస్థితుల ననుసరించి, నేను మెదలకుండా కూర్చోలేను. మీరేదైనా, బలవంతమైన పనికి పూనుకుంటే తప్ప" అని జవాబిచ్చాడు.

జైలుకు వెళ్ళాడు. కాని జైలులోమాత్రం సాక్ ఊరుకొనే ఘటంకాదు. ఒకరోజు గడిచింది. రెండవ దినం. గనుల పనివాండ్రకు సందేశాలు, సమ్మె నడిపే విధానాలు, పంపగల్గాడు.

అతని శిక్షతో తాతాకంపెనీ సంబంధం పూడి పోయింది. అతనికేదో పెద్ద ఉద్యోగం యిచ్చి, అతని నోరు మూయించాలని, కంపెనీవాళ్ళు ప్రయత్నించి విఫలులయారు.

సకలత్‌వాలా, కమ్యూనిష్టుపార్టీనుండి విడిపోయి, ఊరికే, లేబరుపార్టీ మెంబరుగా ఉంటే "అండర్ సెక్రటరీ ఫర్ యిండియా" ఉద్యోగం యిస్తామన్నారు. కాని, సాక్‌ను, పదవీవ్యామోహంగాని, ధనాపేక్ష గాని, లోభపరచలేదు.

1927 లో సకలత్‌వాలా మాతృభూమి ఇండియాకు వచ్చాడు. దేశమంతటా మూలమూలలా తిరిగాడు. దానికి ఫలితం? 1923 లేబరు గవర్నమెంటు (సిగ్గుచేటు.) అతన్ని ఇండియాకు ఎప్పటికీ రానీయనంది.

1929 లో పార్ల మెంటు సభ్యత్వం అయిపోయిన దినంనుండి, దేశమంతా తిరిగి సభలుకావించాడు. బ్రిటన్‌లో, అంతటి, పరిచితుడైన ఉపన్యాసకుడు, విలేఖరి లేడు. బ్రిటిష్ ఇండియన్ పత్రికలన్నిటిలోనూ అతడు ప్రముఖభాగం తీసుకొనేవాడు.

1934 లో సోవియట్ యూనియన్‌ను మూడవ సారి సందర్శించాడు. ఈసారి. ఆసియాలో, చాలభాగం ప్రయాణం చేశాడు. ఆసియాకు, అందులో ఇండియాకు, సోషలిజం వల్లనే తప్ప, దారిద్ర్యం, నిరక్షరాస్యత, పోవని, అతని మనస్సులో నాటుకునిపోయింది.

సకలత్ వాలా. అతడు ఉద్దేశించిన — ఇండియా, బ్రిటన్‌లనుకు చూడకుండానే, అస్తమించాడు.

చచ్చినవారినిగురించి, బాగా చెప్పడం, అందరికీ అలవాటే కాని, ఎంతపొగిడినా, సకలలత్ వాలా ప్రతిభకు, సేవకు. అతిశయోక్తులు కాజాలవు.

అతడు మరణించినా, కార్మిక హృదయాలలో ఇంకా వెలుగుతూనే ఉన్నాడు. అతడుద్దేశించిన, దాస్యవిముక్తికి, కార్మికోద్ధరణికి, అందరూ పూనుకుంటారనే, ఆ కామ్రేడ్ సాక్ గురించి ఇంత ప్రాసుడం.

స్త్రీలకు రాజకీయాలు వద్దా?

శ్రీమతి పి. మీరాబాయి

అఖిలభారత మహిళాసభ స్థాపించి ఇప్పటికి పన్నెండేళ్ళయినది. ఏటేటా మహాసభలు జరపడం, ఉపన్యాసాలివ్వడం, తీర్మానాలు చేయడం తప్ప దేశమందలి స్త్రీలందరితరపున ప్రాతినిధ్యము వహించి, స్త్రీలసమస్యలను పరిష్కరింపజాలకపోయిరి. ఇది ధనికవర్గానికి చెందిన జమీందారిణులు, మహారాణులు, ఉన్నతోద్యోగస్తుల భార్యలతో నిండివున్నది. వీరు ధనిక దృక్పథంతోనే స్త్రీలసమస్యలను పరిష్కరింపబూనుకొన్నారు. తమకోర్కెలనుమాత్రం నెరవేర్చుకొనుటకు ప్రయత్నం చేశారు. పట్టణములలోనుండే స్త్రీలకు సంబంధించిన సమస్యలపైననే తమదృష్టిని ప్రసరించారు. దేశంలో కోట్లకొలది స్త్రీలు గ్రామాలలోనే ఉన్నారు. వారిసమస్యలువేరు. వారికోర్కెలే వేరు, వారిఅవసరములే వేరు. వానిని ఈ అఖిలభారత మహిళాసభవారు ఎంతమాత్రం గుర్తించలేదు. ఆ సమస్యల పరిష్కరించు ప్రయత్నమేమియు చేయలేదు. కావుననే, ప్రజాసామాన్యానికిచెందిన స్త్రీలందరిని ఆకర్షింపజాలకపోయిరి. నేడు నాగపూరులో జరిగిన పన్నెండవ అఖిలభారత మహిళాసభకు అధ్యక్షతవహించిన శ్రీమతి రాజకుమారి అమృతకారుగారు తమ అధ్యక్షోపన్యాసంలో ఈవిషయమునే ముచ్చటించిరి. దేశంలోని సామాన్యప్రజలకు సంబంధించిన సమస్యలపై తమదృష్టిని ప్రసరింపక బూర్జువావర్గ ప్రయోజనాలకై పనిచేయుచున్నంతకాలం ఈ మహాసభ దేశవ్యాప్తమైన దెంతమాత్రం కాజాలదు.

మహాసభ కేవలం సాంఘిక, విద్యావిషయములకును, న్యాయశాస్త్రసంబంధమైన స్త్రీల ఇబ్బందులను తొలగించుటకు పనిచేయుచున్నది. కాని, ఆర్థిక, రాజకీయ సమస్యలలో జోక్యమేమియు గలుగచేసికొనుట లేదు. స్త్రీలుకూడ ఆర్థిక, రాజకీయాలలో తీవ్రంగా కృషిసల్పవలెనను భావము దేశములో నలుదెసల నుండి వ్యాపించుచున్నను, భారతమహిళాజనులకు రాజకీయపక్షములతో పనిలేదని శ్రీమతి అమృతకారు

(తరువాయి 14 వ పేజీ)

ఇది కథ కాదు!

★ కామ్రేడ్ చంద్రం ★

శ్రీరంగం జైలునుండి విడుదల అయి యింటికి వచ్చునప్పటికి తనపొలంపై, జమీందారు బకాయిలకును, ప్రభుత్వం జరిమనాలు వసూలు కొరకును తెచ్చిన జప్తులు ప్రత్యంశంగా వున్నాయి. అది చవిటి పొలమే అయినా, రైతులకు సహజమైన భూమి కాంక్ష అతనిమనస్సును కలవరపెట్టింది. ఆపొలం మొత్తానికి, భాగాసంచిన యేడుకూడా 2 పుట్లను మించివుండదు. ఆరోజుల్లో పుట్టిధాన్యం ఖరీదు 30 రూపాయిలలోనే. జమీందారుకు శిస్తు, ప్రభుత్వానికితీరువా, చెల్లించగా అతనికి మిగిలేది శూన్యమే. జరిమానా క్రింద విధించిన శిక్షపూర్తిగా అనుభవించినా ప్రభుత్వం రు 150 లకు ఖర్చులతో సహా రు 200 లకు పైగా జప్తు తెచ్చింది. జమీందారు పాత్రిబకాయిలో 2 యేండ్ల మక్తాకు దావాచేసి ఖర్చులతో సహా రు. 110 లకు జప్తు తెచ్చారు.

ఇన్నితికమకలలో వున్న తన భూమిని రక్షించుకోడానికి ఉపాయం ఆలోచించాడు. ఏమీతోచాలా, ఆపుడే విడుదలయిన కాంగ్రెస్‌నాయకుడు నాగయ్య (ప్లీడరు) గారివద్దకు సలహానిమిత్తం వెళ్లాడు. నాయకుడు అనేక మందిచుట్టూ పరివేష్టించియుండ జైలు అనుభవాలను గురించి తియ్యని కబుర్లు చెబుతున్నాడు. శ్రీరంగం ఆతురతతో విన్నాడు. తానుచవిజూచిన 'సి' క్లాసుజీవితానికి, నాయకుని జైలు అనుభవాలను సరిపోల్చి చూచుకొన్నాడు.

అణకువతో తనపొలం జప్తు విషయమై చెప్పాడు. సాకల్యంగావిని నాయకు డిలా అన్నాడు. "నిజమే: లోకోత్తరపురుషుడైన గాంధి మహాత్మునిచే ప్రారంభించబడిన మన ఉద్యమంఅంతా త్యాగంపై ఆధారపడివుంది. వేలంవేస్తే ప్రజలు పాడకుండా వుండాలి"

శ్రీరంగం:—సామాన్యంగా ప్రజలకు సానుభూతి వుంది గాన పాడరు. కాని ఏమున్నిపో, గవర్నమెంటు ఉద్యోగో, పాడవచ్చును. లేక చవుకగావస్తుందని డబ్బున్నవాళ్లు ఎవరైనా కక్కుర్తిపడవచ్చునండి.

నాయకుడు:—ఆపరిస్థితులు వస్తే వెంటనే జరిమానా కట్టివేయాల్సిందే. మనం త్యాగం చేయాలి. అపుడుగాని ప్రజలహృదయాలు కరగవు.

శ్రీరంగం:—చెల్లించడానికి నాదగ్గరడబ్బులేదండి. పైగా చెల్లించుట మంచిది గాదనుకొంటాను.

నాయ:—అదేమిటోయ్ అలాఅంటావు. నేను చెల్లించలా రెండువేలరూపాయలు యెలాగూ వసూలు చేసికొంటారని.

శ్రీరంగం:—అలాచేయడం లొంగి పోవటంగాని ప్రభుత్వానికి ఏమీచిక్కులు వుండవు కదండీ.

నాయకుడు:—అయితే ప్రభుత్వానికి ఎలాచిక్కులు కల్పిస్తావోయి?

శ్రీరంగం:—ఎవరైనా కక్కుర్తిపడి నా భూమి వేలంలో పాడతారనుకోండి. నేను భూమిని వారిస్వాధీనం కానివ్వను. సత్యాగ్రహంచేస్తాను మిత్రులతో కలసి.

నాయకుడు:—ప్రభుత్వం కొన్నవాళ్లకు పోలీసుసహాయం పంపుతుంది.

శ్రీరంగం:—నిజమేనండి. పోలీసులు వస్తారు, కొడతారు. ఇంతేగా. మేం భూమిలోనుంచి తొలగం.

నాయకుడు:—అంతటితో ఆగదు. ఆస్థితిలో దౌర్జన్యానికి దారితియ్యొచ్చు. కాల్పులు జరుగవచ్చు.

శ్రీరంగం:—ఆవిధంగా జరిగితే శాసనోల్లంఘనోద్యమము యింకాతీవ్రమైనట్లే గదండి.

నాయకుడు:—కాదు. నీవు ఒకటి ఆలోచించు. రేపు మన ప్రభుత్వం వచ్చినాకైనా ప్రజలు లొంగివుండాలి కదా? మన ఉద్యమమంతా త్యాగంపై ఆధారపడి వుంది. ఆస్థిపోతే 'రామార్పణ' మని వూరుకోవాల్సిందే. లేకపోతే అరాచకం కాదూ?

శ్రీరంగానికి ఏమి అర్థంకాలా. బుర్రగోక్కుంటూ యింటికి త్రోవపట్టాడు. కోర్టులో మాజిస్ట్రేటు, లాఅండ్ ఆర్డరుకు భంగం అన్నాడు. జైలులో సూపరిండెంటు మాటాడితే డిసిప్లిన్ అనేవాడు. నాయకుడు నాగయ్య అరాచకం, దౌర్జన్యం అంటున్నాడు. వీటి అన్నిటికి ఏమైనా సంబంధమువుందా?....

ఇది కథకాదు: కల్పనాకాదు. భారతదేశంలో అసంఖ్యాకులు నికృష్ట జీవులైన కర్షకులందరు అనుభవించుచున్న నిత్యజీవితంలోని సత్యం. అది ఉత్తేజకరంగానూ, దిగ్భ్రమ గొల్పేదిగానూ వుంటే పరిస్థితులలో వున్న ప్రభావమేగాని వ్రాయనగాని కలం పోట్లలోని శక్తికాదు. నివేదించుటలో గల నైపుణ్యమూ కాదు.

శ్రీరంగం జమీందారీ గ్రామంలోని బీదరైతు, మూడు యెకరాల చవటిభూమికి. 40 రూపాయల శిస్తు చెల్లించాల్సిన నికృష్టజీవి. తల్లి చిన్నతనంలోనే మరణించింది. తండ్రి, కాంగ్రెసు ప్రారంభించిన శాసనోల్లంఘనంలో తిరుగుచున్న కుమారుణ్ణి, గదమాయించడానికి ప్రయత్నించి ఫలితంలేక, భాగం పంచివేశాడు. 3 యకరాల చవటిభూమి 5 సంవత్సరాల భూమిశిస్తు బకాయితో సహా శ్రీరంగం వాటా వచ్చింది.

ఆనాడు కాంగ్రెసు యిచ్చిన కార్యక్రమం తూచా తప్పకుండా ఆచరించాడు. రాట్నంవడికాడు ముసలమ్మ మగవాడు రాట్నం దగ్గరకూర్చోకూడదని గోల పెడుతున్నా. తాటిగెలలు నరికాడు. లాఠీదెబ్బలు తిన్నాడు. విదేశవస్త్రాల కొట్టులవద్ద పికెటింగు చేసాడు. పోలీసులచే బూతులు, తన్నులూ వడ్డాడు. కాన్ఫరెన్సులలో పాల్గొన్నాడు. అరెష్టుచేసివదలారు. ఎట్టకేలకు రైలుగొలుసులాగినందుకు అరెష్టుచేసి క్రిమినలా అమెండు మెంటు రైల్వేఆక్టుక్రింద 1 సంవత్సరం శిక్ష 150 రూపాయల జరిమానా విధించి జైలుకుపంపారు.

జైల్లో ఆదివరకు నామమాత్రంగా వచ్చి తెనుగును వృద్ధిచేసికొన్నాడు. హిందీచదువుకూడా ప్రారంభించాడు. కాని దేవతా పులుసు గంజిముద్దతో కాలంగడపాలసిన ఆ జైలు జీవితంలో తరచుగా వచ్చువిరశనదీక్ష ఉపవాసాలలో కొనసాగ లేదు. ఎల్లాగో రోజులు గడచి పోయాయి. జైలుకొచ్చిన తరువాత నే పైచెప్పిన దంతా జరిగింది.

★ ★

ఊహాప్రపంచంలో ఒక ఆదర్శప్రపంచాన్ని నిర్మించుకొని బయటికి వచ్చారు సత్యాగ్రహఖైదీలు. ఆట సమాజంలో వున్న హెచ్చుతగ్గులు మరచిపోతారు అట నికృష్టమైనా సమానమైన పాయిదాలో వుండి అందరికి విరోధులైన జైలు అధికారులపై పోరాటంలో, స్త్రీలకు సమాజంలో యెంతోఅన్యాయం జరుగుతూంది, కొన్నివిషయల్లోనైనా సంస్కరణానికి దారిజూపి తాము ఆదర్శప్రాయులవ్వాలని వారి యూహితం.

శ్రీరంగం ఎన్నలేని సౌందర్యవంతుడు గాకపోయినా దృఢకాయుడైన యువకుడు. ఇరువది రెండేళ్లుంటాయి. చామనఛాయ శరీరం ఆరోగ్యాన్ని స్ఫురింప చేస్తూవుంటుంది. కష్టించి పని చేసినవాడౌట కండలు తీర్చినట్లుంటాయి. డబ్బుంటే చక్కని పెండ్లికొడుకే: మిత్రులందరికి అతని యెడల యెంతో అభిమానం. ఆతన్ని ఒక యింటివాణ్ణి చేయ దలచుకొన్నారు.

ఒక రైతుకుటుంబంలో బాలవితంతు వున్నది. చుట్టాలను ఆమెకు పెండ్లికావించడం న్యాయమని కాన్వాసుచేసి ఒప్పించారు. మొదట సందేహించినా, అట్టివార్తలు వినుచున్నారుగాన అంగీకరించారు. పెండ్లికొడుకేవరను అన్వేషణవచ్చింది. 'నాకు పెండ్లెందుకు' అనే శ్రీరంగాన్ని సంస్కరణకోసం ఆదర్శంకోసం వివాహమని ఒప్పించారు, ఒకరి నొకరికి ఎరుక పరచారు. స్వరాజ్యంకోసం జైలుకువెళ్లినవాడనీ ఆమెలోలోన ముచ్చటపడింది. ఇతడు సంస్కారానికి దోవచూపున్నానని మురిసాడు. ఆమెకేదో స్వల్పమైన స్త్రీధనముందని తెలిసి వుబలాటపడ్డాడు. అంతా నిశ్చయమైనదన్నటులే తోచింది. పిల్లవైపువారు ఆ గ్రామంవచ్చి ఖాయంచేసుకొంటామని తెలియపర్చారు.

ఈ సమాజంలో అందరికి అవసరమైన వస్తువులు కలిగివుంటానికి అవకాశంలేదు. అట్టి అర్హత డబ్బు ఆస్థి వు[illegible]రికి మాత్రమే. స్త్రీ నేడు వ్యక్తిత్వంకలిగిన మనిషికాదు. ఒకరకం ఆస్థిగానూ, ఆస్థికలవాళ్లు భరించ వలసిన వస్తువుగానూ పరిగణించ బడుతూంది అందుచేతనే పతికి భర్త (భరింపవలసినవాడు) అను పేరువచ్చింది.

ఒక వృద్ధు గ్రామంవచ్చి శ్రీరంగం ఆస్థిపాస్తుల గురించి తెలిసికొన్నాడు. ఉన్న కాస్తకొంప్రపైన జప్తుపై జప్తులున్నాయి. కాంగ్రెసులో చెయ్యికాల్చుకునే రకం. "భార్యను ఎలాపోషించుతాడు. మాపిల్లయేం సుఖపడుతుంది" అనే ప్రశ్నకు సరియైన జవాబు అతని మనస్సు చెప్పలేక పోయింది. ఆరోజే శ్రీరంగం పొలం యకరం జమీందారు 2 యేండ్ల బకాయిక్రింద వేలంలో ఎస్టేటుపేరున కొట్టివేశారు. ఇంకా 4 యేండ్ల బకాయివుంది: జరిమానాలకై ప్రభుత్వం తెచ్చిన అప్పులు ఆలాగే వున్నాయి....

ఫలితం వేరేచెప్పాలా? పెండ్లిసంబంధం వెనక్కిపోయింది.

శ్రీరంగం నిరుడు—యీయేడు సీటితీరువాకూడ ప్రభుత్వానికి చెల్లించలేదు. చిత్తకార్తె వానలు కురియలేదు. ఎండలు ఎక్కువగా వేశాయి. చవుడు ప్రా

(13వ పేజీ చూడండి)

★ డీ కాలనైజేషన్ థీరీ ★

కమ్యునిస్టులకూ, రాయిస్టులకూ తీవ్రమైన భేదం కల్గించిన వాటిలో 'డీ కాలనైజేషన్ థీరీ' ఒకటి.

రాయిగారి ఈసిద్ధాంతం వట్టిచెత్తఅంటూ కామ్రేడ్ యస్. వి. ఘాటే వాదించారు.

యస్. వి. ఘాటే ప్రసిద్ధిచెందిన మీరటుకుట్రకేసులో శిక్షితుడు, కమ్యూనిస్టు. మొదట 12 ఏండ్లు శిక్షవిధించారు, హైకోర్టులో తగ్గించారు. ఘాటే, బొంబాయి, పంజాబ్‌రాష్ట్రాలు రావలదని నిషేధింపబడ్డారు. ఈమధ్యనే కాంగ్రెస్ ప్రభుత్వం కొంత ఆలస్యంగానైనా. వారిపై నిషేధం తొలగించింది. కాని పంజాబునిషేధం అలాగేఉంది.

ఇట్టి వ్యాసం ప్రతి సోషలిస్టుకూ-సోషలిజం తెలుసువాలనే అభిలాషులకూ ఉపయోగిస్తుందని 'న్యూఏజ్' నుండి గ్రహించి ప్రకటించుతున్నాము. —సంపాదకుడు

1928 సం॥ ఆరవ ప్రపంచ కాంగ్రెసు రోజుల్లో రాయిగార్కి అంతర్జాతీయకమ్యూనిష్టుపార్టీకి వచ్చిన ప్రధానమైన భేదం, సామ్రాజ్యవాదం వలసరాజ్యాలలో అవలంబించునీతిని గురించి, వలసరాజ్యాలలోని పెట్టుబడిదారుల (బూర్జువా)కు సామ్రాజ్యవాదులకు మధ్యనుండు సంబంధాన్ని గురించి యే. 1937 సం॥ ఆగష్టులో రాయిగారు 'యిండిపెండెంటు యిండియా' లో ప్రకటించిన 'నానేరం' అను ఉత్తరాన్ని బట్టి, వారు యిపుడుకూడా 1926 లోని అభిప్రాయాలనే కల్గివున్నారని తెలుస్తూంది. 'డికాలనైజేషన్' అను పదాన్ని ఎవరుపయోగించారనే వాదంతోపని లేదు. మార్క్సిష్టు పరిశీలించాల్సింది ఆ విధానంయొక్క సారంగాని, ఆ పదాన్ని గురించిగాదు.

ప్రపంచ యుద్ధకాలంలోనూ తరువాత సంవత్సరాల్లోనూ భారతదేశంలో పరిశ్రమలు వృద్ధిగాంచుట గాంచి రాయిగారు సామ్రాజ్యవాదం బానిసదేశాల్లో అవలంబించు విధానంలో ప్రధానమైన మార్పే కారణమన్నారు. అది రెండు పంధాల అనుసరించుతుందన్నారు. "ఒకవైపున బానిసదేశాల జాతీయఉద్యమంలో వర్గవిభేదాలు తీవ్రంఅవడం; రెండోవైపున సామ్రాజ్యవాదానికి, జాతీయపెట్టుబడిదారుల మధ్యరాజీ. దేశములో సామ్రాజ్యవాదుల పెట్టుబడితోనైనా పరిశ్రమలు వృద్ధిచేయడం (ఇండియాలో అలాకాదు) జాతీయపెట్టుబడిదారులకు లాభకారి. జాతీయ పెట్టుబడిదారీవర్గం తాను అభివృద్ధిపొందడానికి ఆటంకాలు కల్పించే సామ్రాజ్యవాదంతో పోరాడుతుంది. సామ్రాజ్యవాదంలోని పరస్పరవైరుధ్యాల వత్తిడిచే (ఇండియాలోవలె) దేశీయ పారిశ్రామికాభివృద్ధికి అనుమతించి, ప్రోత్సాహం కూడా చేస్తుంది. అందుచే జాతీయపెట్టుబడిదారీ వర్గానికి విదేశసామ్రాజ్యవాదానికి వైరుధ్యం సన్నగిల్లుతుంది. విదేశసామ్రాజ్యవాదంతో జాతీయ బూర్జువావర్గ సమిష్టి సంఘటన కార్మికవర్గానికి వ్యతిరేకంగా యేర్పడుతుంది. అట్టిపరిస్థితుల్లో జాతీయబూర్జువా, వలసరాజ్యాలలోని నిరంకుశ నిర్బంధ విధానం నుండి బయటపడుతుంది" ('మై క్రైమ్' లో రాయిగారు) ఈపరిస్థితుల పర్యవసాన మేమిటి? రాయిగారు తన 1927 సం॥ థీసిస్‌ను ఉదాహరిస్తారు:-

"ఈ నూతననీతి అవలంబించుటవలన, ఇండియా క్రమంగా వలసరాజ్యాలనుండి బయటపడి, సామ్రాజ్యవాదంపై ఆధారపడే, 'డొమినియన్‌స్టేటస్'గా పరిణామం పొందుతుంది. భారతీయ బూర్జువావర్గం అణచివేయబడుటకు బదులు, సామ్రాజ్యవాదపు పెత్తనం క్రిందనే దేశం యొక్క ఆర్థికాభివృద్ధిలో భాగస్వామిగా పరిగణింప బడుతుంది. ఒక వెనుకబడిన వ్యవసాయక బానిసదేశంనుండి, నాగరిక పారిశ్రామికదేశంగా ఇండియా బ్రిటిషు ప్రజాస్వామిక జాతుల్లో ఒకటిగా మారుతుంది. యుద్ధఫలితంగా ఏర్పడిన క్లిష్టపరిస్తితులవలన సామ్రాజ్యవాదం ప్రాతపడిన దోపిడివిధానం స్థానంలో నూతనవిధానం—పద్ధతులు అవలంబించుటచే, ఇండియా వలసరాజ్యాలపరిపాలనా నీతినుండి బయటపడుతుంది. 'ఉత్పత్తిశక్తుల సహజాభివృద్ధికి యిదివరదాకా కల్పింపబడిన అడ్డులు తొలగించబడును జాతీయార్థిక విధానమే మార్పుచెందును.'

'రాయిగారు యిలా ముగించారు, "డీకాలనైజేషను పద్ధతి కొనసాగుకొలదీ జాతీయబూర్జువా వర్గం రివల్యూషనరీ పంథానుండి వేరౌతుంది."

రాయిగారివాదన క్లుప్తీకరించి నట్లయితే యుద్ధానికి పూర్వం వలసదేశాల పారిశ్రామికాభివృద్ధికి అడ్డు తగులుతునన సామ్రాజ్యవాదం తరువాత అంతర్గత వైరుధ్యాలమూలాన (దాని అర్థం దేవునికెరుక) అభివృద్ధి పాత్రను వహించుతుంది. "వెనుకబడిన వ్యవసాయస్థితినుండి ఇండియా పారిశ్రామికదేశంగా మారుతుంది."సామ్రాజ్యవాదపు యీనూతన పంధా జాతీయపెట్టుబడిదారీ వర్గానికి లాభకరమగుటచే, దానికి సామ్రాజ్యవాదంతోవున్న విభేదాలు సన్నగిలుతాయి.

సామ్రాజ్యవాదంలో అభివృద్ధిసూచనలు అన్వేషించే యీవాదం, 1926 సోషల్ డిమాక్రేటులు (Organised Capitalism) ఆర్గనైజ్ గావింపబడిన పెట్టుబడిదారీ విధానం పెట్టుబడి కేంద్రీకరణానికి. ఆర్థికదుస్థితికి యుద్ధానికి దారితీయక అభివృద్ధికి దోవ చూపుతుందనే, వాదనను అనుసరిస్తూవుంది.

తనపైవిమర్శనలకు జవాబిస్తూ రాయిగారు యిలా వ్రాసారు. "డీకాలనైజేషను పదాన్ని ఉపయోగించుట యీపంధా భారత ప్రజలలో కొద్దిభాగం మాత్రమైన బూర్జువాకు మాత్రం సంబంధించినదనే అభిప్రాయంతోనే.ఎచటనూ యీపంధా ప్రజలందరిస్థితిని మారుస్తుందని చెప్పలేదు."

ఇది విచిత్రమైన సిద్ధాంతం. "వెనుకబడిన వ్యవసాయకదేశమైన యిండియా నవీన పారిశ్రామిక దేశమవుతుంది. 'ఉత్పత్తి శక్తులపై నిర్బంధాలన్నీ పోతాయి.' జాతీయ ఆర్థిక విధానమూలమే మారుతుంది." భారతదేశంలోని జాతీయ ఆర్థికవిధానం ఏమిటి? అనాది కాలపువ్యవసాయం. అది మార్పు చెందాలంటే నవీనశాస్త్రీయ వ్యవసాయం, పరిశ్రమలు దాని స్థానాన్ని ఆక్రమించాలి. మరి యీమార్పు ప్రజలలో కొద్ది భాగానికి మాత్రం సంబంధించినదా? ఇదేనా మార్క్సిజం?

సామ్రాజ్యవాద పరిపాలన వలసదేశంలో చెడుగులన్నిటికి, అనాగరికత, ఆకలి మంట, నిరక్షరాస్యతలకు మూలమని, రివల్యూషనరీలు, కమ్యూనిస్టులు, తీవ్రజాతీయవాదులు అంతా అంటారు. కాని రాయిగారు జాతీయ ఆర్థిక విధానంలో రివల్యూషన్ తెచ్చి పారిశ్రామిక దేశాన్ని చేస్తుందనీ అభివృద్ధికి దారి తీస్తుందని (ఆమాటల కేమైనా అర్థముంటే) అంటారు.

కొమింటరన్ (అంతర్జాతీయ కమ్యూనిస్టు పక్షం) చెప్పే దేమంటే, సామ్రాజ్యవాదం భారతదేశాన్ని పారిశ్రామికంగా వృద్ధిచెందకుండాముడి వస్తులను మాత్రం తయారుచేసే దేశంగానూ, తయారైన సామగ్రిని కొనే మార్కెటు గానూ ఉంచి, ప్రభుత్వబాండుల రూపేణా పెట్టుబడిని దిగుమతి చేస్తూవుంటుందని. భారతపరిశ్రమలకు ప్రోత్సాహమివ్వదు, దేశంలో ఆకలిమంట, అవిద్య అలాగేవుంటాయి. అభివృద్ధి నిరోధక శక్తులన్నిటికి సామ్రాజవాదం ప్రాపై మధ్యయుగపుదోపిడి విధానమును నిలబెట్టి భౌతిక, పారిశ్రామిక, నైతిక అభివృద్ధులకు ఆటంకాలు పెడుతుంది.

ఈ విధానం యొక్క ఫలితం డొమినియన్‌స్టేటస్ కాదు. సామ్రాజ్యవాద పరిపాలన సరళంగాక నిర్బంధ విధానం నానాట తీవ్రమవుతుంది. బ్రిటిషు ప్రజాస్వామికంలో భాగస్వామి అవుటకు జాతీయ బూర్జువాలతో రాజీపడదు. రాజులు, జమీందారులువగైరా విప్లవప్రతిఘాతుక శక్తులన్నిటితో ఏకమై వలసదేశాల దోపిడీ విధానం రాజకీయంగానూ ఆర్థికంగానూ యథాతథాగా ఉంచుటకు ప్రయత్నించుతుంది.

ఈ విధాన ఫలితంగా జాతీయ బూర్జువాకు సామ్రాజ్యవాదానికి వైరుధ్యం ఆలాగే వుంటుంది. సామ్రాజ్యవాదం క్రింద దేశీయ బూర్జువా రాజకీయ ఆర్థికాశయాలు నెరవేరవు.

అందుచే బూర్జువావర్గం సామ్రాజ్యవాదుల క్యాంపులోకి పోదు—ప్రతికూలంగానే వుండాల్సి వస్తుంది.

అయితే బూర్జువావర్గం స్పష్టమైన విప్లవపాత్ర వహిస్తుందని కాదు. అది సామ్రాజ్యవాదుల పెట్టుబడితోనూ, జమీందారీ విధానంతోనూ అనేక విధాలలంకెలుకల్గి యుండుటచే, స్థిరమైన విప్లవశక్తి కాజాలదు.

జాతీయపెట్టుబడిదారీ వర్గం సామ్రాజ్యవాదంపై ఒత్తిడి కలిగించడానికి, ప్రజాఉద్యమాన్ని చక్కగా ఉపయోగించు కోడానికి, అది తీవ్ర విప్లవ మార్గాలనుసరించుతున్న[illegible] అరికట్టి శాసనం గావించడానికి, సామ్రాజ్య ప్రతికూలుర క్యాంపులో వుంటుంది.

తరువాత జరిగిన సంగతులు కూడా అంతర్జాతీయ పార్టీవిధానం సరియైనదని రుజువుచేశాయి.

"సామ్రాజ్యవాదం తన అవసానదశలో విప్లవకర—అభివృద్ధికరమైన పాత్ర వహిస్తుందని." రాయి థీసిస్ చెపుతుంది.

(తరువాయి 8 వ పేజీ)

ఋణనివారణ బిల్లుపై రైతు సంఘాల అభిప్రాయం.

పశ్చిమగోదావరి జిల్లానుండి వచ్చిన రెండురిపోర్టులు మద్రాసుప్రభుత్వ నివారణబిల్లుమీద రైతుసంఘాలెట్టిభావమును కల్గియున్నది తెలియజేస్తున్నవి గనుక ప్రచురించుచున్నాము.

1వ రిపోర్టు:— అండలూరు గ్రామ రైతుసంఘం

(1) ఋణములు రద్దుచేయు బిల్లును గురించి కాంగ్రెసుమంత్రులను చాలా కొనియాడతగ మయినది.

(2) షాహుకార్లు అందోళనచేయుట ఎంతమాత్రము సమంజసముగాలేదు. వాళ్ళయిళ్ళలో సొమ్ములు ఏమీపోలేదు. వడ్డీలు రద్దుచేయించినారు. గాని అసలు సొమ్ములకు ఏమీనష్టంలేదు.

(3) అదివరకు ఆ రయితును తుడిచి. ఈరయితును తుడిచి. మరియొక రయితుకు ఇప్పించి అనేక దీపములు ఆర్పివేసినారు.

(4) ఇదివరకు రైతులను నాశనంచేసి నిల్వసొమ్మున్నూ, భూమిన్ని యీపరిస్థితిలో చాలాపోగుజేసికొని యున్నారు. ఈబిల్లు 4—5 సంవత్సరముల క్రిందట వచ్చినట్లయితే చాలాబాగుండేది. చాలామంది రయితుల దీపములు ఆరిపోకుండా ఉండును.

(5) ఇన్‌సాల్వెంటు అయినవారికి ఈబిల్లువర్తించదని వ్రాయించినారు. అదికేవలం అన్యాయం. ఇంసాల్వెంటుల తాలూకు ఆస్తిరిశీవయ్యేవర్కు వశమయి వేలము అయినవాట్లకు ఈబిల్లు వర్తింపజేయక పోయినా యిప్పుడు ఇంసాల్వెంటులు తాలూకు ఆస్తులు వేలం కాని పద్దులుకున్నూ యింకా రిశీవరువార్కి స్వాధీనం కానివారికిని ఈబిల్లు వర్తింపజేయుట న్యాయమయి వున్నది. దీనినిగురించి తమరు చాలా శ్రద్ధవహించగలందులకు కోరుచున్నాము.

రెండవ రిపోర్టు.

(1) మద్రాసుగవర్నమెంటువారు రైతు ఋణబాధ నివారణబిల్లును ప్రవేశపెట్టి రైతులోకమునకు మేలుజేసినారని ప్రభుత్వమువారి సంకల్పమునకు మేమంతా కొనియాడినామనే సంగతులు తమరు ఆంధ్రపత్రికలో వ్రాయించిన ప్రకారం చాలా తీర్మానములు చేసి పంపించుకొన్నాము. తమరు పేదరయితుల తరపున చాలా శ్రమపడుతున్నందుకు మిమ్ములను చాలా కొనియాడి అనేక వందనముల పూర్వకముగా మనవి చేయుచున్నాము.

(2) తమ కాంగ్రెసు ప్రభుత్వంలో చాలా ఆలోచించవలసినది యొకటి వున్నది. ఈబిల్లు ఇంసాల్వెంట్లకుకూడా వర్తించే యేర్పాటుగట్టిగా చేయించి దివాళాదార్లు లేకుండానే మీప్రభుత్వం చేయించుట జవాబుదారీయున్నది. పెండింగులోవున్న ఇంసాల్వెంట్లకు కూడా యీబిల్లు వర్తింపజేయుటకు తమరు చాలా శ్రమపడి మమ్ములనుకూడా రక్షించవలెను. ఇంసాల్వెంటు అయినవారికిన్ని, షాహుకార్లు చేయించిన వాటికిన్ని అసలులో 3 వ వంతు తగ్గించి ఇచ్చుకోమంటే గవర్నమెంటువార్కి శ్రమలేకుండా తీర్చుకొని సాలువెంట్లు అవుతారు. ఇందునుగురించి తగు శ్రమవహించవలెను. తగ్గించుటకు ఇష్టంలేకపోయినా ఖర్చులులేకుండా ఈబిల్లు వర్తింపజేయించే యెడల చాలామంది సాలువెంట్లు అవుతారు.

పైరెండు రిపోర్టులున్నూ కాంగ్రెసుమంత్రివర్గాలను ప్రజాప్రతినిధులుగా ఎంచుచూ, తమకష్టనివారణ కాగలదని ఎట్లు ఆశించుచున్నారో తెలియజేయగలవు. కాబట్టి కాంగ్రెసుశాసనసభా ప్రతినిధులు బిల్లును మరింత విశాలపర్చి రైతులయాశలను సఫలమొనర్చెదరని యాశించుచున్నాను. కాంగ్రెసుసంఘములు ప్రజలు తమ్ము ఎంతవిశ్వసిస్తున్నారో గుర్తించి వారికోర్కెలకై పాటుబడవలెనని హెచ్చరించు చున్నాను.

ఇదేవిధంగా రైతుసంఘములన్నియు బిల్లును గూర్చి తమయభిప్రాయములను వెల్లడిజేయ గోరుచున్నాను. ది 17—24 ల మధ్య రైతులు ప్రతిగ్రామము నుండి దళములుగా బయలుదేరి రివిన్యూ ఆఫీసర్ల వద్దకు యాత్రగాబోయి వారికి తమకోర్కెలను, అభిప్రాయములను తెలియజేయాలి. ఎప్పుడు, ఏసమయమున, ఏప్రదేశమున తమ్ము కలిసికొనునో ఆఆఫీసర్లకు ముందుగావ్రాసి తెలిసికోవాలి. అప్పులనుగూర్చియేగాక రివిన్యూ, లంచములు, అడవులు, పి. డబ్లియు. డి. డ్రెయినేజి, తుంగభద్ర ప్రాజెక్టు, నీటిసరఫరా, ప్రభుత్వభూములను వ్యవసాయకూలీలకు ఇచ్చుట, వ్యవసాయపంటలకు ధరలనిలుకడ జేయుటమున్నగు విషయములనుగూడ నివేదించవలయును. 18 వ తేదీ ప్రత్యేకంగా జమీందారీ ప్రతికూల దినంగా ఏర్పాటు కాబడినది. ఆదినమున సభలుజరిపి తీర్మానములను జిల్లారైతు, కాంగ్రెసుసంఘాలకు, ప్రధానామాత్యులకు, జమీందారీ విచారణసంఘమునకు పంపవలెను. రైతులు ఎంతమాత్రమును అశ్రద్ధచేయక ఈ యాత్రలను జయప్రద మొనర్చెదరని తలచుచున్నాను.

చ:సాని వాసుదేవరావు
కార్యదర్శి
ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం.

కృష్ణాజిల్లా యువజన సంఘం.

జిల్లాయువజనసంఘ కార్యాలయం, కొమ్మమూరుకు మార్చబడింది. గమనించ ప్రార్థన.

ఎల్. వి చప్పయ్య
సహాయ కార్యదర్శి,
కొమ్మమూరు
(Via) వుయ్యూరు
కృష్ణాజిల్లా

గుడివాడ హైస్కూలు విద్యార్థులసమ్మె.

6—1—3737 తేదీనుండి 800 వందల విద్యార్థులు సమ్మెకట్టిరి. సమ్మెలో స్త్రీ విద్యార్థినులుకూడాకలరు. విద్యార్థులు ఈక్రింది హక్కుల తెలియపరచిరి.

(1) గేమ్సుఫీజు వసూలు చేయుచుండినను, పరికరములు సప్లైచేయుట లేదు కాన వెంటనే పరికరము లివ్వవలెను.

(2) లైబ్రరీపుస్తకములు వెంటనే తెప్పించి సప్లై చేయవలెను.

(3) ప్రశ్న పత్రములు సైక్‌లో స్టైలులో గాక అచ్చువేసి ఇవ్వవలెను.

(4) స్కూలుఫైనలు విద్యార్థుల నందరును పరీక్షకు పంపవలెను.

(5) హాస్టలు బాగుచేయించి సరియగు స్థితిలో పెట్టవలెను.

6 వ తేది వూరేగింపు జరిపి సాయంత్రం గాంధీ చౌకులో బహిరంగసభ జరిగెను. పలువురు విద్యార్థులును శెట్టిపల్లి వెంకటరత్నంగారు ఉపన్యసించిరి.

డీకాలనైజేషన్ థీరీ

(5 వ పేజీ తరువాయి.)

"సామ్రాజ్యవాదము అభివృద్ధి నిరోధక పంథానే అనుసరిస్తుందనీ, ఆఖరి రోజుల్లో తీవ్ర నిర్బంధాలుంటాయ"ని కమ్యూనిస్టు థీసిస్ చెబుతుంది.

ఏది రైటు?

పది యేండ్లు గడిచాయి. ఇపుడు రాయిస్టులు చెప్పుకొంటున్నారు. "భేదాలు వచ్చిన అన్ని విషయాల్లోనూ యిపుడు అంతర్జాతీయ కమ్యూనిస్టుపార్టీ కామ్రేడ్ రాయి దృక్పథాన్ని అంగీకరించిం"దని. (My Crime).

ఒక పురుషాంతరం గడిచింది. రాయిగారు చెప్పినటుల వలసదేశం సామ్రాజ్యవాదం అజమాయిషీ క్రిందనే పారిశ్రామిక దేశంగా మారలేదు. పైగా జాతీయ ఆర్థిక స్థితి కృంగిపోయింది.

ముఖ్య పరిశ్రమ అయిన బట్టల పరిశ్రమ సంగతి చూదాం.

	మిల్లులు	కార్మికులు	కదుర్లు
1927	336	380 వేలు	87 లక్షలు
1932	340	403 వేలు	95 లక్షలు

తక్కిన పరిశ్రమల లెక్కలన్నీ చూపనవసరం లేదు. ఈ విధంగా పరిశ్రమలు అభివృద్ధి చెందిన, ఇండియా పారిశ్రామికదేశం కావడానికి, ఎన్ని శతాబ్దాలు పడుతుందో రాయిగారే లెఖ్కవేయాలి. "ముఖ్య పరిశ్రమ, వ్యవసాయం విప్లవ పరిపక్వదశకు వచ్చింది" అనిరాయ్. నిజమే: పరిశ్రమల వృద్ధివలన కాదు: భూమికొరకు ఒత్తిడి, ఋణాలు, మక్తాల చెల్లించలేక. వ్యవసాయ ఉత్పత్తిగాదు విప్లవకరమైన మార్పు చెందినది. ఆకలిమంట, మక్తాలు చెల్లించలేకపోవుట విప్లవపరిస్థితుల్ని కలుగ చేస్తున్నాయి.

ఇక ఇండియాకు డొమినియన్ స్టేటస్ వచ్చి బ్రిటిషు ప్రజాస్వామికంలో సమాన సభ్యురాలయ్యే సంగతిచూదాం. నూతన ఇండియాచట్టం, మాంటాగు సంస్కరణల కంటే హీనమైనవని మితవాదుల సైతం ఈసడించారు. కాన అది డొమినియన్ స్టేటస్ వైపు ఒకమెట్టుకాదు. అది ప్రజలకు, బూర్జువా వర్గానికి సైతం ఏమీ యివ్వలేదు. సామ్రాజ్యవాద ఉక్కుశాసనాన్ని పదిల పరుస్తూంది. ఇండియా పెట్టుబడిదారీవర్గం, బ్రిటిషు పెట్టుబడియెడల విచక్షణ చూపినపుడూ సామ్రాజ్యవాద హయామునకు లోటు గలిగించి నపుడూ రాష్ట్ర స్వపరిపాలన బూటకమనీ, సెంటర్ గవర్నమెంటులో బాధ్యత మిధ్యఅనీ వెల్లడవుతుంది. ఆ సంగతి సామ్రాజ్యవాదులకూ తెలుసు. దేశీయ బూర్జువా వర్గానికీ తెలుసు. దేశీయ బూర్జువా వర్గం వలసదేశాలలోని నిర్బంధ విధానం నుండి బయట పడలేదు. బానిసరాజ్యాంగము డొమినియన్ స్టేటస్‌గా పరిణామం పొందలేదు. సామ్రాజ్యవాద బంధాలు బలపడ్డాయి. భారతీయుల సంకెళ్ళు దేశీయ బూర్జువా వర్గానికి సైతం దృఢమయినాయి. ఎవరూ నూతన రాజ్యాంగానికి వేరు అర్థం చెప్పరు సామ్రాజ్యవాదులు తప్ప!

చరిత్ర 'డీకాలనైజేషన్' సిద్ధాంతాన్ని చెత్తక్రింద త్రోసివేసింది. రాయిస్టులు మాత్రం దానిపై ఆధారపడి బానిసదేశాలలో విప్లవము వుంటుందని, అంతర్జాతీయపార్టీ దాన్ని అంగీకరించిందని చెపుతున్నారు. చరిత్రను త్రోసిపుచ్చగలమా? తమ ఆదర్శజ్యోతిగా కమ్యూనిజాన్ని అంగీకరించిన సామ్రాజ్యవ్యతిరేకులు మోసపోతారా....

★ నేటిప్రపంచం ★

స్పెయిన్ విజయం.

టెరూల్‌నగరం ఈ సారి రణరంగం. ఒకసారి ప్రభుత్వం ఇంకొకసారి విద్రోహులు ఇలా ఊగులాడుతున్నది జయం, కాని ఈవారంలో ప్రభుత్వవిజయం హెచ్చుగా ఉన్నది. చలికి బిగుసుకుపోతున్నా, మంచుగడ్డలు పేరుకుపోతున్నా ప్రభుత్వసైనికులు తమ శక్తినంతా ప్రయోగించి విద్రోహులను ఎదిరించారు. టెరూల్ ప్రభుత్వ వశమయింది.

ఫ్రాంకోకూడ తాను మాడ్రిడ్‌పై దండెత్త సమకూర్చిన 60 వేల సైన్యాన్ని ఇటుతిప్పాడు. 200 విమానాలను పంపాడు. కాని లాభంలేకపోయింది.

ప్రభుత్వం తాత్కాలికంగా జయించడంవల్ల స్పెయిన్ పరిస్థితి ప్రపంచానికి తెల్లమయింది. ఈ యుద్ధంలో ప్రభుత్వమూ, విద్రోహులూ ఎంతోమందిని - వేలకొలది సైనికులను పోగొట్టుకొన్నది. స్త్రీలు - బిడ్డలు చలికి, ఆకలికి చనిపోయారు, పైగా, వార్తాపత్రికలకు సేవజేస్తున్న ముగ్గురు బ్రిటిష్ అమెరికన్ జర్నలిస్టులు ఆహుతి అయిపోయారు. టెరూల్ నగరం వశపడుకొని తాత్కాలికంగా - శిశువుల, స్త్రీల, వృద్ధుల వెళ్ళనీయడానికి ఒక ఒడంబడిక చేసికొన్నప్పుడో కనబడినదృశ్యం ఘోరమయినది. దాహం దాహం అంటూ కొంతమంది సొమ్మసిలిపోయారు. మరి కొందరు మూర్ఛపడ్డారు.

ఇక విద్రోహుల సంగతి. బార్సిలోనాపై రెండు సార్లు బాంబులు కురిపించారు. ఫ్రెంచి రాయబారిని అరస్టుచేశారు. దానికి కారణం. స్పెయిన్‌ప్రభుత్వం. ఎక్సుమిలటరీ గవర్నర్‌ను ట్రోంకోసోను డిస్మిస్ చేసినందుకు బదులు తీర్చుకోడానికట.

ఇలాంటి పరిస్థితులలో ప్రభుత్వం బ్రిటిష్‌పార్లమెంటరీ సభ్యులను చూచిపొమ్మంది. 9 మంది సభ్యులు బయలుదేరారు. ఇంకా కొంతమంది కార్మిక నాయకులు గూడ స్పెయిన్‌ను వీక్షించుచున్నారు. ఈ కోరికలవల్ల స్పెయిన్‌కు లాభంఏమిటి? ఇంకా ప్రభుత్వం ఓడిపోలేదని, తుదివరకు పోరాడుతుందనీ, ఫ్రాంకో, ముస్సోలినీ హుంకారాలకు లొంగి, బ్రిటన్ ఫేసిస్టులకు సహాయం చేయవద్దనీ తెలియజేయడానికే. కాని ఫ్రాంకో జయించిన ప్రదేశాలకు-తాము రికగ్నైజ్-చేయలేదని కబుర్లుచెబుతూనే—ఒక ఏజంటును నియమించారు—ఆఏజంటు రాబర్ట్ హాడ్గసన్, సాలమాంకా ప్రవేశించాడు....

ఈయుద్ధంలో ఇటాలియన్ సైనికులు కన్పించలేదట: అవునుపాపం: ఏదోపది రోజుల్లో అయిపోతుందను కొన్నారు. ప్రభుత్వం సంవత్సరంపైగా ఫేసిస్టుల ఎదుర్కొన్నది- సంవత్సరాలకొలది—తమదేశం కోసం—తమ ప్రజాస్వామ్యంకోసం స్పెయిన్‌వీరులు—వీరమాతలు పోరాడుతారు. కాని ఇటలీ జర్మనీలు. తమ ఆయుధాల్ని వృద్ధిపరచుకొంటూ—తమ ఆదాయ వ్యయాలనే సరిపుచ్చుకోలేని స్థితిలో ఫ్రాంకోను, విద్రోహులను సంవత్సరాలకొలది పోషించుతారా?....

పాలస్టైన్ విభజన

కమిషనులు, ఎంక్వైరీ కమిటీలు వేయడంలో బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు పెట్టిందిపేరు. హిందూదేశీయులకు, స్వరాజ్యంఎంతవరకు యీయాలని విచారించడానికి ఒక కమిషన్, ఇచ్చినా హిందువులు ముస్లింలు కొట్టుకొంటారుగాబోలునని వారిహక్కుల కాపాడటానికి-రక్షణలు ఏర్పరచడానికి మరొక కమిషన్. ఇలా ఈనాడు మననెత్తిన అంటగట్టిన ఇండియా రాజ్యాంగ చట్టానికిముందు సైమన్‌కమిషన్ మొదలు కొని ఎన్నోతతంగాలు జరిగినయి. చివరకు లిబరల్సు సైతం కాలదన్నిన మహారాజ్యాంగాన్ని ప్రసాదించారు బ్రిటిష్ ప్రభువులు.

ఇదేనాటకం మళ్ళా పాలస్టయిన్‌లో. ఒకరాయల్ కమిషన్ అయిపోయింది. మరొక శ్వేతపత్రం. ఇంకొక కమిషన్ పాలస్టయిన్‌ను విభజించడానికి. ఈ కమిషన్ పట్ల విముఖత చూపనివారు లేరు. యూదులు అనవసరంగా కాలహరణం ఎందుకన్నారు. ఇక అరబ్బునాయకుడు ఇదంతా 'బ్లఫ్' అని కొట్టివేశాడు, తీవ్రవిముఖతను ప్రకటించాడు.

ఇంతకూ బ్రిటిష్‌వారు రాయల్ కమిషన్‌వారి సూచనలు అంగీకరించరట, అంటే జ్యూ—అరబ్బుల భేదాన్ని అవకాశంగా తీసుకొని, తమ యిష్టంవచ్చినట్లుప్రవర్తిస్తుంది బ్రిటన్. దానికి జ్యూ—అరబ్బుల కలయికఉండి, బ్రిటన్‌ను ఎదిరిస్తే బ్రిటన్‌లొంగుతుందని కొందరి అభిప్రాయం. కాని అసలు సమస్యఏమిటి? నేడు పాలస్టయిన్‌లో జరిగేదీకూడా స్వాతంత్ర్యపోరాటమే. జ్యూలలో ఎక్కువమంది భూస్వాములు, అరబ్బులు బీదరైతులు, వీరిద్దరి సంఘర్షణ తగిన నాయకత్వంలేకపోవడం చేత, బ్రిటిష్ ప్రభుత్వం దానిని సాంఘిక కలహంగా చిత్రించడంచేత ప్రపంచానికి మరొక విధంగాకన్పడుతూన్నది: అదీగాక, ఇదివరకు చెప్పినట్లు పాలస్టయిన్‌లోని ఉద్యమం పరిపక్వదశకు రాకపోవడంచేత ప్రజావిప్లవంగాకుండా, టెర్రరిస్టు ఉద్యమంకూడా ప్రబలింది. మొన్న మొన్ననే సులేమాన్ అమల్ కేర్కీ అనే 19 ఏండ్లయువకుడుగూడాఆయుధాలున్నావని ఉరితీయబడ్డాడు. బ్రిటిష్‌ప్రభుత్వం దారుణంగా అణచుతున్నపాలస్టయిన్ ప్రజలను తిరుగడ్డస్వాతంత్ర్యయోధులను, ఈనిరంకుశత్వాన్నీ, దోపిడిఎనీఎర్కొవాలంటే వలసదేశీయులు ఒకరికొకరు సానుభూతిచూపించుకోవాలి. అండమైనిలవాలి. సమయం వచ్చినప్పుడు సామ్రాజ్యవాదాన్ని ఎగరగొట్టివేయాలి. ఇది సులభమైనపనా? కాదు. అందుకోసరమే. సంఘటన....సామ్రాజ్యవాద ప్రతికూల ప్రచారం....

చైనా జపాన్ యుద్ధం

జనవరి 9 వ తేదీ చైనాడే. బాధితులయిన చైనావారియెడ మనంఎన్నోసార్లు సానుభూతిని ప్రకటించాం. మరల హిందూదేశం అంతా 9 వ తేదీన సభలు జరిపింది. జపాను యెడల విముఖత చూపింది. ఫేసిజం అంటే, యుద్ధాలంటే ప్రజలకెంత ఏవగింపో ఆనాటి సభలు, ఉత్సవాలు ప్రదర్శనాలబట్టి తెలిసిపోయింది. ముఖ్యంగా సింగపూర్‌లో కన్పరచిన ఉత్సాహం శ్లాఘింపదగింది. 2 వేల చైనీయుల ఉత్సవం. అలాంటి ఉత్సాహాన్ని ఉద్వేగాన్ని కమ్యునిస్టుల చిహ్నాలని ధరించారనే వంకతో అణచారు. వారిపై బడికొట్టారు? దీనివల్ల ఆప్రభుత్వసంకుచితబుద్ధి బయటపడుతున్నది. బ్రిటిష్‌వారి పిరికితనం వెల్లడవుతుంది చైనాలో ప్రత్యక్షంగా, క్రూరంగా కమ్యునిస్టుల్ని- జాతీయవాదుల్ని- అమాయక శిశువుల్ని బాంబులతో మాడ్చివేస్తున్నారు. ఇక్కడ కమ్యునిస్టులు జపాన్‌ను ప్రతికూలత చూపించారు. దేనికి? ఆత్మసంతృప్తికోసం, చైనాప్రజలను ఓదార్చటంకోసం, సమయం వచ్చినపుడు చేతులు చేతులూకలిపి ప్రజాస్వామ్యంయెడల తమమైత్రి తెలియజేయడంకోసరం దీనికే ప్రభుత్వం ఎందుకు గాబరాపడాలి?

ఒక ప్రక్క బ్రిటిష్‌వారిని చావచితకపొడుస్తూ పైపైకి క్షమాపణలిస్తున్నారు జపానీయులు. నిన్న మొన్నవార్తలు చూడండి. జపాన్ ఘాతుకకృత్యాలు ఎలాఉన్నాయో?

జపాన్ సైనికుడు తమసరిహద్దులదాటి ఫ్రెంచివారివైపుకుపోయాడు. అక్కడ ఉన్నస్త్రీనికొట్టాడు. ఇది సహించలేని రష్యావలంటీరు తిరగబడ్డాడు. పోడవ వచ్చిన జపాన్ సైనికుని పైబడి రైఫిల్‌చూపించాడు దానితో జపాన్ ఫ్రెంచిసైనికులు యుద్ధనికిగూడ సన్నాహం అయినది, కాని జపాన్, ఫ్రెంచి ఆఫీసర్ల షేక్‌హాండింగ్‌తో ఈవిషయ పరిస్థితులు తప్పిపోయాయి. కాని ఫ్రెంచివారు మాత్రం 'తీవ్రఅసమ్మతి' తెల్పుతారట....

ఇక బ్రిటిష్ హోటలుకుపట్టినగతి. ఇంటర్నేషనల్ సెటిల్‌మెంటులోనున్న హోటల్‌ను ఆక్రమించుకొని యూనియన్ జాక్‌లను క్రిందకి లాగారు, ఇంకా బ్రిటిష్‌పోలీసులను 7 వ తేదీన చావగొట్టి నందుకు అమెరికన్ చైర్మన్ అసమ్మతి తెలియపరచవలసి వచ్చింది. జపాన్ బ్రిటనదే తప్పని జూబుగొట్టింది. ఇది చైనాలో బ్రిటిష్‌వారికి పడతున్నగతులు. అలాంటప్పుడు సింగపూర్‌లో కమ్యునిస్టులపై ఇంతవిరోధమెందుకు? వాళ్ళను చెదరగొట్టడం ఎందుకు? ఒకటి జపానున్ భయం. రెండోది. ఇవాళ జపాన్‌పై ఎదురు తిరిగారు. రేపు పైననే ఎదురు తిరగవచ్చునని భయం.....

సోషలిస్టులకు దెబ్బలు

కాంగ్రెసు వ్యవహారములు శృతిమించినవి.

బెజవాడలో హరిపుర కాంగ్రెసు అభ్యర్థియైన కే. యల్. నరసింహారావుగారిని కొట్టారు.

ఇంకేమున్నది అనుకొన్నంత జరిగినది, బ్రహ్మయ్యగారి ప్రాణస్నేహితుడు "చిట్టి"గారి అనుయాయులు పోలింగులలో జబర్దస్తీచేశారు. కృత్తివెంటి కుటుంబరావు అనే మరొక సోషలిస్టుఅభ్యర్థి చొక్కాచించపటానికి ప్రయత్నించారు. ఇంతలో వారిపార్టీలో బుద్ధిమంతులు అంతపని జరుగకుండా ఆపారు.

డిసెంబరు 31 వ తారీఖు రాత్రి కాంగ్రెసుఆఫీసున్న ఆంధ్రరత్న భవనంలో "చిట్టి" గారి అనుచరులు ప్రవేశించి అందేవున్న హరిజనహాస్టలుయొక్క తాళము పగులగొట్టారు. పెట్టెలలోఉన్న కాగితాలన్నీ విరజిమ్మారు. కొన్నిబట్టలు ఉదయానికి కన్పించలేదు. ముందుహాలంతా మూత్రముచేత పవిత్రము గావించారు. ఈవిషయాలన్నీ బెజవాడలో మారుమోగిపోతున్నాయి. ప్రెస్సులో పనిచేయుచున్న కనకయ్య అనే పిల్లవాడిని మారం కనకయ్య అనే మనిషి కొట్టాడు. ఈరెండవమనిషి చిట్టిగారి తరపున పనిచేయుచున్నాడు, దెబ్బలుతిన్న పిల్లవాడు, సోషలిస్టులకు ప్రచారము చేయుచున్నాడనియు, సోషలిస్టులకు సి.ఐ.డి. అనియు రెండవవారివాదము, కాంగ్రెసు అభిమానులెల్లరు దీర్ఘముగా ఆలోచించవలసిన విషయములివి.

కాత్రగడ్డ వెంకటనారాయణరావు ఘం, యల్. ఏ,

నవశక్తి

12—1—37 బుధవారం

అతివాదుల కగ్ని పరీక్ష.

చరిత్రకు పునరుక్తిదోష ముంటుందని పెద్ద లంటారు. కాంగ్రెసుచరిత్ర కూడా యీదోషం నుంచి తప్పుకో లేకుండా ఉన్నది. గాంధీమహాత్ముడు 'హరిజన్' పత్రికలో "తుపానుచిహ్నలు" అనే వ్యాసం యెప్పుడైతే వ్రాసేడో అప్పడే అతివాదుల కగ్నిపరీక్ష ఆరంభమైనదని అనుకున్నాం. సమ్మెలను, సామ్యవాదులను 'దౌర్జన్య' మూర్తులుక్రింద త్రోసేశాడు మహాత్ముడు, భళీ! అన్నారు వంధిమాగధులు అన్ని రాష్ట్రాలనుండి. కాంగ్రెసు ప్రతినిధుల ఎన్నికల సమయం సుముహూర్తంగా చూచుకున్నారు. 'శుద్ధి' ఉద్యమానికి శుభారంభం బీహారులో చేశారు. బీహారువారి ప్రయత్నాన్ని బొంబాయిలో యీ 2, 3 తేదీలలో అఖిలిండియా కాంగ్రెసు వర్కింగు కమిటీవారు ప్రశంసించారు. అతివాదులను "అహింసా" వాదంతో అణగగొట్టడానికంతా అమర్చబడింది. అనువాద నాయకుడైన జవహర్‌లాల్ నెహ్రూ ఆధ్వర్యంక్రిందనే యీ అఖరు బాణం ప్రయోగింపబడుట మాత్రం అతివిషాదకరం.

సూరత్ కాంగ్రెస్‌నాటి పరిస్థితులు యీసందర్భంలో స్మరణకొస్తున్నాయి. అతివాదులను 'అరాజకులుగా' చిత్రించి కాంగ్రెసునుండి అవలకు నెట్టేశారు మితవాద నాయకశిఖామణులు. అతివాదనాయకులగు తిలకుప్రభృతులు అరెస్టులపాలై అనేకవర్షాలు చెఱసాలలో క్రమ్మగిపోయారు. అనుచరులు చల్లాచెదరై పోయారు. మితవాదుల కఖండవిజయం కల్గింది. కాంగ్రెసు 'కన్వెన్షను'గా మారిపోయింది. పదేళ్ళు పట్టింది తిరిగి కన్వెన్షను కాంగ్రెసు (మహాసభ) అగుటకు. 1916 లో జరిగిన లక్నో కాంగ్రెసులో లోకమాన్యుని వాణివినబడగానే కాంగ్రెసుకొక కొత్తకళ కల్గింది.

నాడు వంగదేశవిభజన దేశాన్ని కలచివైచింది. 'వందేమాతరం' గీతం ప్రతియింట ప్రతిధ్వనించింది. నేడు కార్మిక కర్షక వేదన ప్రజాహృదయాన్ని కలవరపరుస్తోంది. నాడు జాతీయవాదశక్తి విజృంభించింది. నేడు సామ్యవాదశక్తి శీఘ్రంగా సాగిపోతున్నది. నాడు పరప్రభుత్వమే అండగా నిల్చింది మితవాదనాయకులకు. నేడు కాంగ్రెసు మంత్రివర్గములుతలవాదనాయకులకు. పెట్టనికోటగా నున్నది. స్వదేశీ, స్వరాజ్య నినాదములచే నాడు ఆకాశం చిల్లులు పడింది. రైతురక్షణ, కార్మికోద్ధరణ కేకలచే నేడు చెవులు గింగురు మంటున్నవి. నాడు అతివాద నాయకుడగు లాలా లజపతిరాయిని కాంగ్రెసుగద్దె నెక్కనీయక మితవాదియగు రవవిహారీఘోషుచే కార్యమును చక్కబెట్టుకొన్నారు. నేడో అతివాద నాయకమణియగు జవహర్ పండితుని కాంగ్రెసు పుష్పపాన్పుపై కూర్చుండబెట్టియే అతివాదుల నణచుటకేర్పాట్లు జరుగుతున్నాయి. ఇదొక్కటేమార్పు చరిత్రలో అతి విషాదకరమగు మార్పు కాదూ!

ప్రపంచములో నేడు జరుగుతున్న యుద్ధాలన్నీ 'శాంతి' పేరిటనే జరుగుతున్నాయి. కాంగ్రెసులో నేడు సర్వము "సత్యము, అహింస" పేరిటనే సాగుతున్నాయి. సామ్యవాదులు వీటిని నీటగల్పుచున్నారని సాకు కల్పించారు. కాని సంతతము మహాత్ముని అనుచరులు చేస్తున్న దేమిటో గమనింపరు. మహాత్ముని శిష్యకోటిలో అగ్రగణ్యులగు మహాదేవ దేశాయిగారు 'హరిజన్' పత్రికలో సామ్యవాదులను హంతకులుగా చిత్రింప సాహసించారు. అహమ్మదబాదు కూలీల సమ్మె సందర్భంలో నందా గారి ప్రాణాలుతీయడానికి ప్రయత్నించారని ఒక పచ్చి అబద్ధాన్ని కల్పించేశారు సామ్యవాదులపై. "ఉత్తమాటలు నీవి" పొమ్మన్నాడు నందాగారు. కాని దేశంలో మాత్రం ప్రచారమైపోయింది యీ అబద్ధం 'హరిజన్' పత్రికద్వారా. 'హరిజన్' పత్రిక సామాన్యమైనది కాదు. మహాత్ముని పత్రిక- మహాదేవ దేశాయిగారి వాక్యం- మన్నిస్తారుగదా ప్రజలంతా. ఇట్టి "పచ్చిఅబద్ధాలను" భయంలేకుండా ప్రచారంచేస్తూ యింకా యెవరినో వ్రేలెట్టి చూపిస్తారు పెద్దమనుష్యులు. "కాంగ్రెస్ పాలసీ"కి విరుద్ధంగా వెడితే చర్య తీసుకుంటామని తీర్మానంచేశారు. ఒక కాంగ్రెసువాది అట్లు విరుద్ధంగా వెళ్ళేడా లేదా అని నిర్ణయించే హక్కు ఎవరిది? కాంగ్రెసుమంత్రులదా యీ అధికారం? కాంగ్రెసుసంఘానికే యీ అధికారం ఉందా? ఇండియన్ పీనల్ కోడులోని 124 ఏ సెక్షనుకు ఎంత విశాలార్థం కల్పించవచ్చునో యీ 'కాంగ్రెసు పాలసీ'కంత విశాలార్థం కల్పించవచ్చును. ఈమాత్రం సంమ వుంటే చాలు సంకుచితపరులకు సామ్యవాదులపై బ్రహ్మాస్త్రం ప్రయోగించడానికి.

ఒకప్పుడు దౌర్జన్యం చేస్తేను బోధిస్తేను సంఘపోరాటాన్ని ప్రోత్సహిస్తేనుతప్ప యితరసందర్భాలల్లో 124 ఏ. సెక్షనును ప్రయోగింపరాదని శాసించారు మంత్రులకు. కాంగ్రెసు మంత్రుల పరిపాలనను హేళనచేసినా, తీవ్రంగా ఆక్షేపించినా యీ సెక్షనును ప్రయోగింపరాదన్నారు. బాగానేవున్నది. కాని అట్టివిమర్శన "కాంగ్రెసు పాలసీ" కి విరుద్ధమని మిషపెట్టి కాంగ్రెసు సంఘాలు వ్యక్తులపై చర్య తీసికొంటే గత్యంతర మేమి? ఆత్మగౌరవంగల ప్రతికాంగ్రెసువాది, రాజద్రోహంక్రింద అరెస్టైనా అవ్వనిస్తాడుకాని కాంగ్రెసు సంఘాలు తీసికొనే 'చర్య' ను సహింప జాలడు. వాక్స్వాతంత్ర్య ప్రకటనా స్వాతంత్ర్యాలకు భయం అవసరంలేదనియీ కాంగ్రెసు వర్కింగు కమిటీవారి అభిప్రాయం? ఈ విషయాన్ని వెంటనే కాంగ్రెసు అధ్యక్షులు విశదీకరించాలని మావిన్నపం.

మంత్రిపదవీ స్వీకారానికి వ్యతిరేకులైన సామ్యవాదులు అదృష్టితోనే మంత్రివర్గాలను చీకాకుపరుస్తున్నారని సాధారణంగా చేయబడుతూన్న అసత్యప్రచారాన్నే ఆలిండియా కాంగ్రెసు వర్కింగుకమిటీవారు కూడ ఆధారం చేసికోవడం చాలా శోచనీయము. 'నవశక్తి' యొక్క యుద్దేశాన్ని వ్యక్తీకరిస్తూ మొదటి సంచికలో మేము వ్రాసిన వాక్యాలు సామ్యవాదులవైఖరిని స్పష్టీకరిస్తాయి గనుక వీటినిట తిరిగి పొందు పరుస్తున్నాం.

"కాంగ్రెసు పార్లమెంటరీ కార్యక్రమానికి మేము విరోధులముకాము. మంత్రిపదవీస్వీకారాన్ని మేము ప్రతిఘటించినా కాంగ్రెసు మహాసభయొక్క నిర్ణయానికి మేము బద్ధులము. మంత్రివర్గాల కార్యకలాపాన్ని కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికననుబట్టియే విమర్శిస్తాము. కాని మంత్రిపదవీస్వీకార వ్యతిరేకదృష్టితోకాదని మనవి చేస్తున్నాం."

ఇట్లు స్పష్టంగా, అసందిగ్ధంగా అనుమానానికి కాసంతమైనా అవకాశంలేని మాటలలో మాపక్షంయొక్క వైఖరిని వెల్లడిస్తూంటే యింకా మేము మంత్రిపదవీనిరాకరణ దృష్టితోనే వ్యవహరిస్తున్నామని యెవరైనా అనుకుంటే, వారెంత గొప్పవారైనాసరే, అది ఘోర మనిమాత్రం మనవిచేస్తున్నాం.

ఏదియెట్లున్నా అతివాదులుమాత్రం అహర్నిశం అగ్నిపరీక్షకు సిద్ధంగానే ఉండాలి. చైనా చరిత్రను విస్మరింపకూడదు. బీహారులో రైతులు జమీందారులు పెట్టేబాధలు అనుభవించలేక ఆందోళన చేసినట్లే చైనాలో భూస్వాముల దుండగాలకు కర్షకులు తిరగబడ్డారు. భూస్వాములు, ధనికవర్గాలకే అండయై నిల్చింది కొమిన్‌టాంగ్ (చైనాజాతీయసంస్థ) నాయకత్వము. కమ్యూనిష్టుపార్టీని వెడలగొట్టేరు కుమింగ్‌టాంగ్ నుండి. చాంగ్‌కై షేక్

★ వ్యాఖ్యలు ★

"ఇదంతా అహింసయేనా?"

కాంగ్రెసు మంత్రివర్గాలు యేర్పడినప్పటినుండీ రైతుసేవకులకూ కాంగ్రెసు అధికార్లకు సంఘర్షణ జోరుగానడుస్తోంది. కాంగ్రెసుప్రతినిధుల ఎన్నికలలో ఈసంఘర్షణ తీవ్రరూపం దాల్చింది. ఆంధ్రదేశంలో పట్టాభి సీతారామయ్యగారి తూర్పు కృష్ణాలోను, రాజేంద్రబాబు యొక్క బీహారురాష్ట్రంలోను నిజంగా రణరంగాలు యేర్పడ్డాయి. తూర్పుకృష్ణాలో అతివాదులయొక్క యేజంట్లను బుద్ధదేవుని గాంధిమహాత్ముని ఆరాధించు 'అహింసా' వాదులు తన్నిస్తామని బెదరించారు. మదపుటేనుగులను వదలేశారు రైతువోటర్లపై బీహారురాష్ట్రంలో. సోషలిష్టులు, రైతుప్రచారకులు కాంగ్రెసు సంఘాల నాక్రమించుకొంటే కొంపమునుగుతుందని "అహింసా" వాదులకు భయ మెందులకో? పైగా సోషలిష్టులు, రైతుసేవకులు దౌర్జన్యప్రబోధకులను దుష్ప్రచారంకూడాను.

★

కాంగ్రెసుమంత్రులకు సర్టిఫికెట్లు

జెంట్లుండు ప్రభువు కాంగ్రెసుమంత్రివర్గాలను ముఖ్యంగా వారి "లా అర్డర్లు"

కమ్యూనిష్టులను దారుణంగా హింసించేడు. అప్పటినుండి చైనాస్వాతంత్రోద్యమము చప్పబడింది. తాత్కాలింగా చాంగ్‌కైషేక్ దేపై చెయ్యి అయినా అతివాదకక్షని నాశనం చేయడంవల్ల స్వాతంత్ర్య పోరాటం సన్నగిల్లింది. అందుచేతనే జపానుదాడికి అతిసులభంగానే గురైయింది చైనా. ఇన్నిబాధలు పడినా, యింత అవమానింపబడినా, చైనాలో అతివాదులు అవసరం వచ్చినప్పుడెల్ల మితవాదులతో చేతులు కలుపుతూ దేశస్వాతంత్ర్యం కోసం పోట్లాడుతూనే ఉన్నారు. చైనాచరిత్రను కాంగ్రెసు చరిత్రను మితవాదనాయకులు విస్మరించినా అతివాదనాయకులగు జయప్రకాశనారాయణ, స్వామి సహజానంద సరస్వతి మున్నగువారు విస్మరింపకుండా యేమైనాసరే, కాంగ్రెసును విడనాడమని, సామ్రాజ్యవాద వ్యతిరేకసంఘటన సాధించవలెనని స్పష్టంగా ప్రకటించి, దేశంలోని తీవ్రవాదులకు సరియైన మార్గం సూచించారు. అతివాదులందరు నిత్యం అగ్నిపరీక్షకు లోనౌతున్నా యీ సత్యమార్గమును మాత్రం విడనాడరాదని హెచ్చరిస్తున్నాం.

పరిపాలనను ప్రశంసించారు. వైస్రాయికూడా ఆదేపాటపాడుచున్నాడు. కాంగ్రెసు వర్కింగు కమిటీవారి పరిపాలనను మెచ్చుకొన్నది. ఆమధ్య మలబారు జమీన్దార్లు (భూస్వాములు) "రాజగోపాలాచారిగారు సనాతనులు, మనం వారికి అండమై నిల్వాలి" అని తీర్మానించారు. అన్నిటికంటె మంచి సర్టిఫికెట్టు బీహారుజమీందారొకడు యిచ్చేడు. కౌలుదారీ బిల్లులుగూర్చి కాంగ్రెసుమంత్రుల చర్యను కొందరు జమీందార్లు తీవ్రంగా విమర్శిస్తూంటే అహమ్మద్‌గారు యిట్లు చెప్పినారు.

"జమీందార్లకోసం కాంగ్రెసు రైతు ఉద్యమాన్ని అణచివేస్తోంది చూడండి" (ఇండియన్ యక్సుప్రెస్ పత్రికనుండి.)

చూచినారా! యీ సంయుక్త సంఘటన! (United front). సామ్రాజ్యవాదులు జమీందార్లు, కాంగ్రెసువాదులు కాంగ్రెసుమంత్రులకు సర్టిఫికెట్ల నివ్వడంలో సంపూర్ణంగా యేకీభవిస్తున్నారు.

★

యుద్ధరాకుండాచేయడానికే యుద్ధపరికరాలు.

"అదుగో యుద్ధం, యుద్ధం" అనేమాట అప్పుడే ఆరేళ్ళనుండి వినుగు, విరామం లేకుండా వినపడుతుంది. ముఖ్యంగా మూడేళ్ళనుండి అన్నిదేశాలు ఆయుధసామగ్రిని పెంచేశాయి. ఇటలీ యిప్పుడు నౌకాదళాన్ని వృద్ధిచేస్తోన్నదట. నిజంగా యేదేశం కూడా తనయొక్క మిలటరీవ్యయాన్ని తెల్పే ఆయవ్యయపట్టికను పూర్తిగా వెల్లడిచేయదు. ఈమధ్య అబ్సీనియాను విషవాయువులతో యిటలీజయించి స్వాధీనం చేసికొన్నది. స్పెయినులో యింకా ఫాసిస్టుదేశాలయిన ఇటలీ, జర్మనీల సహాయంతో ధనికవర్గంయొక్క తిరుగుబాటు నడుస్తోనే ఉంది. ఇవన్నీ పిల్లసమ్మెరీలేనట. అసలు మహాయుద్ధం యింకా యేదో వస్తుందనే భయంతో అన్నిదేశాలు ఆయుధాల్ని పెంచుతూనే ఉన్నాయి. ఎంత పెంచినది యీక్రింది అంకెలవల్ల వెల్లడియౌతుంది. 1932 సం॥ములో ఆయుధసామగ్రి పెంచకూడదని అన్నిదేశాలు కలసి సభచేశాయి. అప్పటికి ప్రపంచంలో అన్నిదేశాలలోనూ తయారైయున్న ఆయుధసామగ్రియొక్క విలువ 440 కోట్ల డాలర్లు. అది 1937 సం॥లో 710 కోట్ల డాలర్లు అయిపోయినది. అంటే 1914 సం॥లో ప్రారంభమైన ఐరోపామహాసంగ్రామానికి పూర్వమున్న ఆయుధ సామగ్రికంటె యిప్పుడు 3 రెట్లు పెరిగిపోయినదన్నమాట. 1918 వ సం॥లో ప్రపంచ ఆయుధసామగ్రియొక్క విస్తృతులో ఐరోపాఖండంలో నూటికి 80 వంతుమాత్రమే ఉండేది. కాని యిప్పుడో అది నూటికి 6 వంతులయిపోయినది. దీనినిబట్టి ప్రపంచంలో ముఖ్యంగా యూరపుఖండంలో సంగ్రామ మతత్వ మెట్లు నృత్యం చేస్తోందో బోధపడగలదు. ఎందులకీ సంగ్రామములు? వలసరాజ్యాలకోసం? ఫాసిస్టు పెట్టుబడిదారీ విధానాల విజృంభణ కోసం. శాంతి, అనే కపటనాటకాలోకవైఖరి, యుద్ధాన్ని "ఆపడానికి" యుద్ధసామగ్రి నిర్మాణమొకవైపు— ఇదీ లోకంలో నేడు పెట్టుబడిదారులచే ఆడబడుచున్న కపటనాటకం. ప్రతీదేశం సామ్యవాదాని వరిస్తే వలసరాజ్యమే ఉండదు, వలసరాజ్యం అవసరంలేకపోతే యుద్ధమక్కరలేదు. సామ్యవాదమే నిజమైన శాంతిమార్గమని వేరుగ చెప్పాలా.

రైతుసోదరులారా!

ఈనెల 17 నుండి 24 వరకు ఋణనివారణ కొరకై రివిన్యూ అధికారులవద్దకు యాత్రలను;

ది 18 న జమీందారీ విచారణసంఘ ప్రశ్నావళికి ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం ఇచ్చిన జవాబులను సమర్థిస్తూ జమీందారీ ప్రతికూల దినమును;

జయప్రదముగా జరుపుడు.

మీమీ కష్టములను రివిన్యూ అధికారులకును, మంత్రివర్గముకును, రైతు, కాంగ్రెసు సంఘములకును తెలియజేయుడు!

సమయమేతెంచినది, అశ్రద్ధచేయకుడు!

ఇట్లు

ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం.

మరచిపోకండి!

జనవరి

16 సకలత్‌వాలా డే

18 జమీందారీ ప్రతికూల వాసరము

21 లెనిన్ డే

17—24 ఋణనివారణ ఆందోళనా యాత్రలు.

రాజమండ్రిలో

16—22 ప్రభుత్వ కమిటీ జమీందారీల లోని పరిస్థితుల విచారణ జరుపుతుంది.

హాజరుకావలసినది

(1) ఉభయగోదావరి

(2) కృష్ణా

(3) గుంటూరు

జిల్లాలలో జమీన్ రైతులు.

సోషలిష్టుపార్టీ కార్యనంఘసభ

కిసాన్ సంఘమును సమర్థించుట— కాంగ్రెస్ వర్కింగు కమిటీతీర్మానానికి అసమ్మతి— నిర్బంధముల నిరసించుట

అఖిలభారత కాంగ్రెసు సోషలిష్టుపార్టీ ఎక్జిక్యూటివ్ కమిటీ బొంబాయిలో సమావేశమయి క్రింది తీర్మానాలు చేసింది.

ఈకమిటీ, బీహారురాష్ట్ర, జిల్లాకమిటీల తీర్మానాలను సరియైన విచారణ లేకయే స్వామి సహజానంద్ గారిపై తీసికొన్న చర్యలు విషాదకరమని అభిప్రాయపడుచున్నది. బీహారు కిసాన్ సంఘము ప్రత్యేకరైతు ఉద్యమమునకు ఆదర్శఉదాహరణయని అభిప్రాయపడుచున్నది. కిసాన్ సంఘం, ఉద్యమానికి కాంగ్రెసుకు బలం చేకూర్చుతూంది. వర్కింగు కమిటీజిల్లా సంఘములు చేసిన తీర్మానములన్నిటిని ఆమోదించనప్పటికి, కిసాను సంఘము యెడల సరియైన దృక్పథము అవలంబించలేదని అభిప్రాయపడుచున్నది. కాంగ్రెసు వ్యక్తులు కాంగ్రెసు సిద్ధాంతాలకు విరుద్ధంగా వున్న చర్యలు అరికట్టవచ్చును. కాని కాంగ్రెస్ వర్కింగు కమిటి అనవసరంగా భయపడి చేసిన యీతీర్మానం బీహారులోనూ యితరచోట్ల కిసాన్ ఉద్యమమును అరికట్టుటకు ఉపయోగించ బడునని యీకమిటీ అభిప్రాయము. కాంగ్రెసులో ఒక పంథా వారు శాసనసభల వెలుపల జరుగవలసిన ప్రజాఉద్యమాన్ని తీవ్రఆందోళనను అణచివేయుతలచుచున్నారు. ఈ కమిటీ బీహార్ కిసాన్ సంఘమునకు తనపూర్తి సహకారమును తెలుపుచు. యునైటెడ్‌ఫ్రంట్ విధానమును యితరులు వునిగొల్పుటను లెఖ్కచేయకుండా సాగింగాలని తీర్మానించారు.

తమస్థితిని బాగుపరచుకోడానికి పోరాటం సలుపుచున్న కార్మికులను యీకమిటీ అభినందించుతున్నది. కాంగ్రెసుమంత్రులు అవలంబించుతున్న నిర్బంధవిధానం, పోలీసుదౌర్జన్యం, కార్మికోద్యమాన్ని బలహీనపరుస్తుంది. ఆవిధానం కార్మికులను కాంగ్రెసునుండి వేరుపరచి జాతీయఐక్యతను భంగపరచును: కాంగ్రెసు ప్రత్యక్ష కార్యాచరణకు గడంగినపుడు నిరంకుశాధికారులకు నైతికబల మిచ్చును.

కాంగ్రెసుమంత్రులు కార్మికులస్థితిని బాగుచేయు శాసనాలుచేసి, కార్మికోద్యమమును బలపరచ వలెను.

దేశమంతటా జనవరి 23 వ తేదీ బీహార్‌కిసాన్ సభా దే జరపాలి.

అఖిలభారత కాంగ్రెసుసోషలిస్టుపార్టీ కాన్ఫరెన్సు లాహోరులో మార్చినెలలో జరుపుటకు తీర్మానించారు.

చేమగ్గముల నేత పారిశ్రామికుల మహాందోళన

ఉత్తరవిశాఖమండలు చేమగ్గముల నేత పారిశ్రామికులు 20 గ్రామములనుండి అనేకులు బారువగ్రామంలో శ్రీయుత బత్తులనీలయ్యా గారి అధ్యక్షతను సభజరిపిరి.

ముఖ్య—తీర్మానములు

(అ) కుసుకునక్కపై తాటికాయపడినట్లు కొనవూపిరితో నున్న చేమగ్గములపై పంద్రెండణాల స్టాంపు వార్టీలతో డబ్బు వసూలు చేయు స్థానికాధికాల విపరీతచర్యలను సభవారు తమ తీవ్రఅసమ్మతిని దెల్పుచున్నారు.

(ఆ) వెంటనే తను శ్రద్ధ వహించి స్టాంపు తీసివరఖాస్తుపై శాశ్వతఫీజులై సెస్సు వసూలు చేయువలెననియు, మగ్గములపై నేయువారు తమవస్త్రములను విక్రయించు నప్పుడు వర్తకుల తరగతికి జెందకుండ గణనయొసగవలెనని ప్రభుత్వము వారిని మిక్కిలి వినయపూర్వకముగా ప్రార్థించుచున్నారము.

2. వందలసంవత్సరములనుండి, విదేశస్వదేశ మిల్లుల మధ్యబడి భారత చేనేతపారిశ్రామికులు కోట్లకొలది నిరాధారులై జీవచ్ఛవములైయున్న వీరిని ముఖ్యముగా రక్షించుచుటకై తగిన రక్షణయొసగి నూలిపై హెచ్చువన్ను విధించి తక్కువ వడ్డీకి సరపతి సంఘాలుకార్య రూపముదాల్చి సక్రమముగా అందుబాటులోనున్నట్టును బాలబాలికలకు వృత్తివివేకజ్ఞానార్జనకు తగు సదుపాయములైన పాఠశాలలను స్థాపించియు, దేశమునకు ప్రాణమైన కార్మికకర్షకుల దీవాలావసుల కొంత దీర్చి- శాశ్వతసౌభాగ్యముకొరకు పాటుబడు కాంగ్రెసు మంత్రులయెడ తమ సంపూర్ణవిశ్వాసము వెల్లడించుచూ మిక్కిలి వినయపూర్వకముగా ప్రార్థించుచున్నారలు.

బత్తుల నీలయ్య

[ఈవిషయమై మా 2, 4 సంచికలలో మాఅభిప్రాయముల తెల్పియుంటిమి. 3వ తేదీన స్టాంప్‌ఫీజు చెల్లించ నక్కరలేదని ప్రభుత్వ ప్రకటన వెలువడినది. సం.]

కాంగ్రెస్ వర్కింగుకమిటీ తీర్మానాలు

మంత్రుల సమర్థన — రైతుల ఆందోళనకు ఆక్షేపణ — డిసిప్లినరీ చర్య

రాజకీయఖైదీల విడుదల నిర్బంధశాసనాల ఉపసంహారాల గురించి కాంగ్రెసు మంత్రివర్గాలు చేసిన సూచనలను పరిశీలించి ఇంతవరకు చేసినపనికి ఆమోదము తెల్పిరి. కాంగ్రెసు మంత్రులమార్గము సుగమమై కాంగ్రెసు బలపడుటకు, కాంగ్రెసు నిర్దేశించిన 'అహింస' వాతావరణ మేర్పడుట అవసరము. అహింస' పాలసీకి విరుద్ధముగాచరించు కాంగ్రెసు వారిపై డిసిప్లినరీచర్య గైకొనవలెను.

కాంగ్రెసుమంత్రులు, బలప్రయోగముచే గాక, సానునయమార్గాల కార్యసాధనకు గడంగవలయును. ప్రజాతంత్ర పౌరసత్వ హక్కులను కాపాడవలెను. దౌర్జన్యము హింసాప్రోత్సాహ మున్నపుడే నిర్బంధవిధాన మవలంబించవలెను.

కొందరి కిసాన్‌సేవకుల చర్యలవిషయమై బీహారు రాష్ట్ర కాంగ్రెసుకమిటీ గావించిన తీర్మానము పూర్తిగా పరిశీలించితిమి. కర్షకులు సంఘములుగా ఏర్పడుటకు హక్కున్నదని కాంగ్రెసు ఆమోదించినది. కాని కాంగ్రెస్ మూలసిద్ధాంతములకు వ్యతిరేకమగు ఏచర్యలనుతోను కాంగ్రెసువారు ఎట్టిసంబంధము పెట్టుకోరాదు. కర్షకసంఘ సభ్యులైన కాంగ్రెసువాదులు కొందరు బీహారులో హింసావాతావరణమును కల్గించుటకు చేసిన పనులను రాష్ట్రకార్య సంఘముతోపాటు మేమునూ నిరశించు చున్నాము. అట్టివారిపై రాష్ట్రకాంగ్రెసుసంఘం అవసరమైన డిసిప్లినరీ చర్యగైకొన వలెను.

ఈ మధ్యజరిగిన కాంగ్రెసు ఎన్నికలలో కొన్ని రాష్ట్రాలలో జరిగిన దౌర్జన్యాలను యితర అవకతవకలను యీసంఘమువారు తీవ్రంగా నిరశించుచున్నారు. కాంగ్రెసువారిలో యిది సహింపరానిది. రాష్ట్రకమిటీలు విచారణసలిపి తీవ్రమైనచర్యలు గైకొనవలెను.

★గ్రంథావలోకనం★

సోవియట్ కమ్యూనిజం

వెబ్ దంపతులచే రచింపబడిన పుస్తకంలో ఏడవ అధ్యాయానికి అనువాదం. ఈ అధ్యాయంలో రష్యాలో పెట్టుబడిదారి, జమీందారి విధానాలు ఎటుల తొలగించ బడినాయో వెబ్‌దంపతులు వివరించారు. వారు రష్యాపై అభిమానం కలవారుకాదు. అయినా రష్యాలో నెలకొల్పబడిన నూతన ఆర్థికవిధానం యొక్క ప్రాశస్త్యాన్ని అంగీకరించాలిసి వచ్చింది. మార్పుజరిగే కాలంలో అభివృద్ధికి ఆటంకంగావుండి విరోధాలు కల్పించిన వారిపై తీసికొనిన చర్యలు కఠినంగా వున్నాయని తప్ప, వారు సోవియట్ రష్యాపై యెట్టి యితర ఆరోపణలూ చేయలేక పోయారు.

అనువాదకులు సుహోదర కృష్ణమోహన్ రావుగారు స్వాభావిక భాషలోనికి అనువదించారు.

కొన్నిచోట్ల పరిభాషిక పదాలు తెలుగులో లేకపోవుటచే ఇంగ్లీషుపదాలే ఉపయోగించారు. కాని అవి యింగ్లీషు లిపిలోనే వుండుటచే, యింగ్లీషురాని చదువరులు అర్థం చేసికోడం కష్టమవుతుంది. ఉదాహరణకు Intelligentia అనే పదాన్ని వాడారు. అర్థం వ్రాయలేదు. ఆపదాన్ని తెలుగులోనైనా వ్రాస్తే కొందరికైనా అర్థమవుతుంది. సరిఅయిన పదాన్ని ఉపయోగించ లేక పోయినా అర్థం బ్రాకెటులో తెలియజేస్తే అర్థంచేసికోడానికి కొంతవరకు సాయపడుతుంది. ముందు ప్రకటించు పుస్తకాలలో అలాచేస్తారని ఆశించుతున్నాము. సోవియట్ ఆర్థిక విధానాన్ని గురించి తెలిసికో డానికి బాగా సాయపడుతుంది.

వెల 0-8-0

పుస్తకాలకు:—విశ్వసాహిత్యమాల.

కోరంగిఫిర్కా కూలీల మహాసభ

16—1—1938 సం॥ రం తేదీని మధ్యాహ్నం 12 గం॥లకు తాళ్ళరేవు హయ్యర్ ఎలిమెంటరీ స్కూలుదగ్గర మహారాజశ్రీ బయ్యె వెంకన్న బి. ఎ. గారు అధ్యక్షతక్రింద సభజరుపబడును.

రామచంద్రపురం ఆదిఆంధ్రబోర్డింగు వ్యవస్థాపకులు మహారాజశ్రీ ఈవి వాడపల్లి గారిచే సభప్రారంభింపబడును. సదరు సభలో కూలీలకుగలుగు ఇక్కట్లుగూర్చియు నిమ్నజాతీయ ఉన్నతస్థితికిదెచ్చు అభివృద్ధినిగూర్చియు తదితర విషయములగూర్చియు చర్చింపబడును. గావున శెట్టిబలిజ, ఆదిఆంధ్ర, క్రైస్తవ, అరుంధతీయ తదితర నిమ్నజాతులందరు తత్సభకు విచ్చేసి సభజయప్రదముగా జరుప ప్రార్థితులు.

ఇట్లు,

ఆహ్వాన సంఘాధ్యక్షుడు: రెడ్డి కామయ్య

కార్యదర్శి: గంటి కామయ్య.

రాయలసీమ రైతాంగ విద్యాలయం

రాయలసీమ రైతాంగ విద్యాలయం ఆచార్యరంగా ఓబులరెడ్డిగార్ల ఆధిపత్యాన జరుగుచున్నది.

ఒక సబ్‌ఇన్‌స్పెక్టర్ వచ్చి సి. ఐ. డీలను పాఠశాలలోకి రానీయమని అడిగాడు. కాని శ్రీయుత ముడియము నరిసిరెడ్డిగారు రానీలులేదని తిరస్కరించారు.

పోలీసులు గిద్దలూరులో ధనికప్రముఖుల్ని బెదరించారు. నరిసిరెడ్డిగారి భవనం ఒకషావుకారు ఫ్యాక్టరీకి చెందియుండటంవలన దాన్ని తీయించమని షావుకారుచే చెప్పించారు. విద్యాలయం తీసివేయాలని బలవంతపెట్టారు.

విద్యాలయాన్ని తీసివేయడమా కూడదా అను చర్చవచ్చింది. ఆచార్యరంగాగారు గ్రామాంతరముంమంటచే వారు వచ్చేవరకు ఏమీ నిశ్చయించవద్దని బాలిరెడ్డిగారు, ఏవిధంగానైనా విద్యాలయం సాగించాలిసిందే ప్రభుత్వం నిషేధించినా ఉల్లంఘించాలిసిందే నని వెంకటకృష్ణయ్య, కె. వి. రామకృష్ణారెడ్డి మొదలగువారు ఉపన్యసించారు. గంగారెడ్డిగారు విద్యాలయం తీసివేయకపోతే నరిసిరెడ్డిగారికి కిబ్బంది కలుగచేసినవారమౌతాము అని అన్నారు. నరిసిరెడ్డిగారు తనను యజమానులు గాని పోలీసులుగాని బలవంతంగా లాగినా, లాఠీచార్జిచేసినా, "సరే లొంబడను" అని అన్నారు. కరతాళ ధ్వానులతో సభ ముగిసింది.

వెంటనే ఎఱ్ఱజండా జాతీయ జండాలతో నగరమంతా ఊరేగారు.

తర్వాతజరిగిన ఉపన్యాసాలలో కందుల ఓబులరెడ్డిగారు ఫాసిజమును గురించి, వివిధరకములుగా చెప్పుకొనుచున్న సోషలిజముల గురించి ఉపన్యసించారు.

2-1-38 వ తేదీన రైతాంగ విద్యాలయ వార్షికోత్సవం జరిగింది. విద్యాలయం ఎన్నోఆటంకాలను దాటి జయప్రదంగా జరిగింది.

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘానికి ఆచార్య రంగా గారిని ఎన్నుకొనండి.

విద్యార్థిదశనుండీ వివిధరూపాలుగా వీరు చేస్తున్న రైతుసేవను గమనించాలి. సమయాలకు తగిన యెత్తులు వేయుచు సమరాన్ని సాగించే సైనికుడు. ఆర్థికశాస్త్రమును క్షుణ్ణముగ జదివిన అసహాన విజ్ఞాని. రోజుకు 16 ఘంటలు పనిచేసే శూరుడు. కార్మికకర్షక సమ్మేళనావసరమును గమనించిన గణ్యులు. ముంజూపుగల వారిలోముఖ్యులు. రంగాగారినర్థము జేసికోవాలంటే రైతాంగ వుద్యమ చరిత్రను గమనించాలి. ఆంధ్రనాయకులలో కార్యశూరుడూ, కర్షకోద్యమానికి సృష్టికర్తా, రైతుభాగ్యానికి విధాతా, రంగాగారే. ఆధునిక రాజకీయాకాశమున షోడశకళా పరిపూర్ణ శశాంకుడు రంగా.

గొట్టిపాటి సుబ్బరాయచౌదరి

అనంతపురం.

తాడంకి బోర్డు హైస్కూలు.

మాకున్న కష్టాలను నిర్మూలింపజేసికొని మాసర్త్వ భవిష్యజ్జీవితాలను సుఖప్రదముగా జేసికొనుటకై అఖిల భారత, రాష్ట్ర, జిల్లా విద్యార్థిసంఘముల కనుబంధముగా మేము నిర్మించిన విద్యార్థిసంఘమును నిరంకుశాధిపత్యమైన మాహెడ్‌మాష్టరుగారు నిరసించారు. నిరసించుటయే కాక, విద్యార్థులను అన్నివిధముల నాశముచేయుటకు ప్రయత్నించుచున్నారు. మేము 17-12-37 తేదీన మా కోర్కెలను హెడ్మాష్టరుగారికిని జిల్లాబోర్డువారికి పంపించియున్నాము. 13-12-37 తేదీవరకు ఎట్టి సమాధానము యివ్వనందున 1-1-1938 తేదీన మాయందు వారు జూపిన విముఖతను వెలిబుచ్చుచు సమకోర్కెలను అవశ్యముగా నెరవేర్చవలయునని కోరియున్నాము. తిరిగి 2-1-1938 తేదీని మాఫిర్కా మెంబరుగారయిన కొడాలి ఉమామహేశ్వరరావుగారికి హెడ్మాష్టరుగారిదగ్గరకు పంపించి చెప్పించియున్నాము, ఇంతవరకు వారెట్టి సమాధానము యిచ్చియుండలేదు. బాధ్యతగల ఫిర్కా జిల్లాబోర్డు మెంబరుగారైన ఉమామహేశ్వరరావుగారితో చెప్పించినను వినకుండుటే హెడ్మాష్టరుగారి నిరంకుశత్వమును నిరూపించుచున్నది. విద్యార్థుల అభివృద్ధి నాటంకపరచు "డిటెన్షన్" పద్ధతిని హెడ్మాష్టరుగారు ప్రోత్సహించి కొంతమందిని విద్యార్థులను పరీక్షకు పంపించనని బెదరించి నిరుత్సాహులను జేయుటచేతను సెలక్షన్‌పరీక్షకు వచ్చినను డిటైన్‌చేతునని ప్రథమున నుండి బెదరించుటచేతను 5-1-38 తేదీనుండి మాకోర్కెలను నెరవేర్చువరకు సమ్మెజేయుటకు నిశ్చయించుకొంటిమి.

సుమారు రెండు నెలలనుండి విద్యార్థులు విద్యార్థిసంఘమును స్థాపించాలని తీవ్రమైన కృషిచేస్తున్నారు. సంఘస్థాపనకు మొదలిడినప్పటినుండి హెడ్మాష్టరుగారు, అన్నాజీరావుగారు, చింతలపాటి సత్యనారాయణగారు విద్యార్థులను కొట్టెదమని, టి. సి. యిచ్చి పంపించెదమని, కాండక్టు సర్టిఫికెట్లు (వెరీ బాడ్) (Very bad) అని వ్రాసెదమని, యూనియన్ సొమ్మును అర్థనైజర్లు కాఫీహోటళ్ళకు, వుపయోగించెదరని యింకా అనేకవిధముల విద్యార్థులను బెదరించుచుండిరి. సంఘాలు విద్యార్థులకు నష్టదాయకమనియు, వారి అభివృద్ధికి ఆటంకమనియు, డిసిప్లిన్‌కు భంగకరమని చెప్పుచు హైస్కూలు విద్యార్థిసంఘాన్ని రికగ్నైజుచేయలేదు. ఇప్పటికి సంఘములో 212మంది చేరిరి. హెడ్మాష్టరుగారు యూనియన్ కొరకు కృషిచేయు విద్యార్థులను డిటైన్ చేసెదననీ; తప్పించదలచుకున్నానని, జరిమానాలు విధించెదనని, అనేక విధములగు దండోపాయములను ఉపయోగించుచున్నారు. ఇక విధిలేక విద్యార్థులు సమ్మె సాగించిరి. సమ్మెకు కారణాలు:-

1 రెండు మాసములనుండి 32 స్కూలుఫైనలు విద్యార్థులకు 16గురకు పేర్లుచెప్పి డిటైన్ చేసెదనని నిరుత్సాహపరచుట. తనకు కోపమున్న విద్యార్థులను పాక్షికదృష్టితో నాశనము చేయదలచుట.

2. యూనియన్ పేరిట హైస్కూలులోపల మీటింగులు జరుపుటకు వీలులేదనుట

3. గేమ్సుఫీజు, లైబ్రరీఫీజు వసూలుచేయుచున్నప్పటికి వారికి ఆటవస్తువులుగాని పుస్తకములుగాని ఇవ్వకుండుట.

విద్యార్థులు జిల్లాబోర్డు ప్రెసిడెంటుగారిని కూడ కలసికొని తమకోర్కెల తెలిపిరి. వారు అది డి. ఇ. ఓ. హెడ్మాష్టర్లకు సంబంధించినది అని చెప్పారు. తరువాత జిల్లాబోర్డు సభ్యులగు ఉమామహేశ్వరరావుగారితో సంప్రదించిన విషయాలకు కూడా హెడ్మాష్టర్‌గారు నిరాకరించారు. సమ్మె ఇంకనూ కొనసాగుచున్నది. హెడ్మాష్టర్‌గారు డి.ఇ.ఓ.ను సందర్శించిరి.

తాడంకి విద్యార్థిసంఘము.

దక్షిణ విశాఖపట్నం జిల్లా రైతుసంఘం

శ్రీమతి మ. భ. వెంకటరమణమ్మ గారి వింత చర్య.

సాలూరుతాలూకా రామభద్రపురములో గత డిశంబరు 27 తేదీని దక్షిణ విశాఖపట్నం జిల్లా రైతుసంఘ కార్యనిర్వాహకవర్గ సభ జరిగినది.

శ్రీయుత, పెమ్మరాజు వెంకటరావుగారి అధ్యక్షత వహించారు సభలో చాలా తీర్మానములు గావింపబడెను. ముఖ్యమగు తీర్మానము బీహారు కాంగ్రెసువారి యొక్క వైఖరినిగూర్చి. ఈతీర్మానముపై వాదోపవాదనలు జరిగినపిమ్మట ఓటునకు పెట్టగా ఒక్క శ్రీమతి, మ. భ. వెంకటరమణమ్మగారు తక్క మిగిలిన శ్రీయుత, కరుణాకరం సుబ్బారావు పంతులుగారు (మద్రాసు శాసనసభాసభ్యులు) మున్నగు అందరు సభ్యులు బీహారు కాంగ్రెసువారి చర్యను నిరసించి తీర్మానించిరి. రైతు ఉద్యమ బాధ్యతలన్నియు తమ మీద నేయున్నట్టుల వ్యవహరించుచు రైతునాయకురాలనని చెప్పకొనుచు, ఆంధ్రరాష్ట్ర రైతురక్షణ సంఘ సహాయకార్యదర్శిని అయిన శ్రీమతి వెంకటరమణమ్మగారు తీర్మానానికి వ్యతిరేకంగా ఓటుచేయడం అందరికిని ఆశ్చర్యమనిపించింది. ఇలాంటి కారణాలవల్లనే గాబోలు జిల్లారైతు సంఘంవారు ఆమె చర్యలకు విసిగి చివరకు రిజిష్టర్డు యుత్తరముద్వారా సంజాయిషీ కోరవరకు వచ్చుటయు, ఆవిషయం నాటి సమావేశ చర్చనీయాంశములలో పడుటయు జరిగింది. ఉత్తరం అంపలేదనియు, అందినపిమ్మట సంజాయిషీ యిస్తాననియు, ఆమె చెప్పుటచే ఆవిషయం వాయిదా పడింది.

(ఒక విలేఖరి)

నెల్లిమర్ల జ్యూటుమిల్లు కార్మిక సంఘం

3-1-38 తేదీన నెల్లిమర్ల కార్మికసంఘ సమావేశము శ్రీయుత పెమ్మరాజు వెంకటరావుగారి అధ్యక్షతక్రింద జరిగెను. అధ్యక్షులు ప్రస్తుతకార్మిక పరిస్థితులగురించి, మదరాసు రాష్ట్రకార్మిక సమావేశములోను అఖిల భారత ట్రేడుయూనియన్ ఫెడరేషనులో ఆమోదింప బడిన తీర్మానముల గురించి మాట్లాడిరి. రాజకీయనిధి, సమ్మెనిధి మొదలగు ప్రత్యేకనిధులు యేర్పాటు చేసుకొని, ఎప్పటికప్పుడు తమస్థితి బాగుపడుటకు తీవ్రఆందోళనము సాగించవలసినదని తీర్మానించిరి.

పామర్రు

విద్యార్థి సంఘము

4 వ తారీఖున పామర్రు హైస్కూలు విద్యార్థిసంఘమువారు సమావేశమై విద్యార్థుల పురోభివృద్ధి కాటంకమైన డిటెన్షన్ పద్ధతి తీసివేయవలసినదిగా హెడ్ద్‌మాష్టరుగారిని కోరుచు తీర్మానించి విజ్ఞప్తి పంపిరి. ప్రథమములో అంగీకరింపలేదుగాని చివరకు స్కూలుఫైనలుక్లాసు మాష్టరులు 10 మంది విద్యార్థిసంఘప్రతినిధులు 5 గురు కలసి అధిక సంఖ్యాకుల అభిప్రాయము ప్రకారము అంగీకరించుటకు రాజీ జరిగెను.

టి. ఆశీర్వాదము

కార్యదర్శి.

ఆంధ్రరాష్ట్రరైతుసంఘంవారి సూచనలు

"మద్రాసు ప్రభుత్వముచే ది 1-12-37 న ప్రకటింపబడిన వ్యవసాయదారుల సహాయకశాసనము ఈసభవారు తమ ఆమోదమును తెల్పుచూ, సదరు బిల్లులో ఈ క్రింద సూచింపబడిన సవరణలు గావింపబడనిచో రైతులకు తగినంత రక్షణ నీయజాలదనియు, ఈబిల్లుయొక్క ఉద్దేశము పూర్తిగా నెరవేర జాలదనియు ఈసభవారు దృఢముగా నమ్ముచూ సదరు సవరణలతో కూడిన చట్టమును వెంటనే గావింప జేయవలెనని ప్రభుత్వము వారిని, కాంగ్రెసు శాసనసభా సభ్యులను కోరుచున్నారు.

సవరణలు.

1. ఈబిల్లు కాంగ్రెసు మంత్రిపదవులను స్వీకరించిన ది 14-7-37 నుండి అమలులోనికి వచ్చినటుల ప్రకటించాలి.

2. వ్యవసాయదారుని నిర్వచనంలో వ్యవసాయ కూలీనికూడ జేర్చవలెను.

3. వృత్తిపన్నును జెల్లించువారిలో నెల 1కి రు 50-0-0 లకు ఎక్కువకాని ఆదాయము వచ్చువారికి ఈబిల్లును వర్తింపజేయవలెను.

4. ఋణగ్రస్థులకై ఏర్పాటుకాబడిన 8 వ సెక్షను లోని 2, 3 క్లాజులను తొలగించి, బిల్లుఅమలులోనికి వచ్చిన తేదీకి ఋణస్థుడు ఎప్పుడు, ఎంతమొత్తమును, ఏబాపతుక్రింద వసూలు ఇచ్చినను దానిని అసలుబాకీ క్రింద వసూలు ఇచ్చినట్లుగనే లెక్కించుకొని మిగిలిన అసలుబాకీ ఇచ్చినచో బాకీయావత్తు రద్దగునట్లు ప్రకటించవలెను.

ఇట్లు తేల్చగా వచ్చిన అసలు బాకీ మొత్తములో కూడా ధరలపతనము ననుసరించి కనీసము 1/3 వంతు తగ్గించవలెను.

5. వడ్డీరేటు ఎట్టిపరిస్థితులలోను నెల 1కి నూటికి 0-4-0 కన్న మించరాదు. రు 0-4-0 కు మించిన వడ్డీని ఇకముందు వసూలుచేయుచో శిక్షను విధించాలి.

6. వ్యవసాయ కూలీలకు బిల్లు అమలులోనికి వచ్చిన తేదీ నాటికిగల యావత్తు ఋణములను రద్దు చేయవలెను.

7. శిస్తునిర్వచనంలో 1936 లో సవరింపబడిన మద్రాసు ఎస్టేటుల్యాండు ఆక్టుక్రింద నిర్వచింపబడిన భూస్వాములకు, ఇతర ఈనాందార్లకు కవులుదార్లు చెల్లించు శిస్తునుకూడా చేర్చవలెను.

8. 1937 జూన్ 31 తేదీనాటికి జమీందార్లకు గాని, ఈనాందార్లు, మొఖాసాదార్లు, అగ్రహారం దార్లకుగాని చెల్లించవలసిన యావత్తు శిస్తు బకాయీలను ఎట్టిషరతులు లేకుండా రద్దుచేయవలయును.

అదే విధముగా రైతువారీ కౌలుదార్లుకూడా 1937 జూన్ 31 నాటికి యివ్వవలసిన యావత్తు మక్తా బకాయీలను; వారికిగల యావత్తు ఋణములను రద్దు చేయవలెను.

9. ప్రభుత్వఅప్పులకును, శిస్తు బకాయీలకును ఈబిల్లు వర్తించవలయును.

10. భూమి తనఖాబ్యాంకులు మినహా మిగతా అన్ని కోఆపరేటివు బ్యాంకులు, జాయింటుస్టాంకు కంపెనీలలోను చేయబడిన అప్పులకు కూడా ఈబిల్లు వర్తింపచేయవలెను.

11. ఒకనెలలోపున కాలదోషము పట్టునన్న కారణంచే వేసిన దావాలు తప్ప ది 14-7-37 తర్వాత వేయబడ్డదావాలు, జప్తులు, వేలాలు, రద్దుచేయబడవలెను. అందులకై బాకీదారులకైన ఖర్చులన్నిటిని ఋణదాతలే చెల్లించుకోవాలి.

12. తాను వ్యవసాయదారుడని ఋజువుచేసికొని డిక్రీమొత్తమును తగ్గించుకొనుటకు పిటీషను పెట్టినముందు డిక్రీ ఋవ్వబడిన ఖర్చులు చెల్లించనవసరం లేకుండగనే విచారణ చేయవలెను.

13. సెక్షను 14, 17 లలో పిటీషను పెట్టుకొనుటకు ఇవ్వబడిన వాయిదా కాలము 60, 90 రోజుల నుండి 6 మాసములకు పొడిగించవలెను.

14. బిల్లు ప్రకారం పరిష్కరింపబడిన ఋణమొత్తమును, ఋణస్థుని పక్షమున షాహుకార్లకు ప్రభుత్వమే డిబెంచర్ల ద్వారా చెల్లించి, తిరిగి నూటికి 0-4-0 కు మించని వడ్డీతో 60 సం॥ ల సమాన వాయిదాలపైన వసూలు చేసికొనవలయును.

15. వ్యవసాయపు పెట్టుబడి నిమిత్తమును, జీవిత ముఖ్యావసరముల కొరకును సం॥ 1కి నూటికి 3 % కు మించని వడ్డీపై అప్పులభించునటుల ప్రభుత్వమే బ్యాంకులను స్థాపించవలెను.

16. చరాస్థిని, కాపురముండు గృహమును పశువులను 5 ఎకరముల మాగాణిభూమినిగాని 10 ఎకరముల మెట్టభూమినిగాని ఎట్టి సందర్భములలోను జప్తుచేయరాదు."

ప్రతిగ్రామములోను సభలుజేసి, పైవిధముగా తీర్మానించి ప్రభుత్వమునకును, శాసనసభ్యులకును, జిల్లారయితు, కాంగ్రెసు సంఘములకును, పంపవలెను. చట్టము శాసనరూపేణా వచ్చువరకు ఆందోళనను మానవద్దు.

తూ. గో. జిల్లా వ్యవసాయపుకూలీ మహాసభ

రాజోలుతాలూకా "మోరి" లో పశుశాలయందు జనవరి 2 వ తేదీ ఉదయం 10 గం॥కు శ్రీయుత పామల నరసింహరావుగారి అధ్యక్షతను పై మహాసభ జరిగెను. జిల్లా అన్ని ప్రాంతములనుండి ప్రతినిధులు సభకు హాజరైరి. కామ్రేడ్ కొరపాటి పట్టాభిరామయ్య, నంబూరు శ్రీనివాసరావు, దాట్ల సూర్యనారాయణరాజు, మహీధర రామమోహనరావు, వెన్నెల్స అనంతంగార్లు వర్గసంఘముల ఆవశ్యకతనుగూర్చి, ప్రస్తుతవ్యవసాయ కూలీల పరిస్థితులుగూర్చి, కార్మిక, కర్షకులేవిధముగ స్వాతంత్రోద్యమమును బలపర్చవలసినది, కూలీలకు, రైతులకుగల సంబంధము, కూలీశ్రేయోభిలాషుల కర్తవ్యమునుగురించి విపులముగా నుపన్యసించిరి. పిమ్మట యీదిగువ తీర్మానములు గావింపబడెను.

తీర్మానములు.

1. వ్యవసాయపుకూలీల ఆర్థిక, రాజకీయాభివృద్ధి కొరకై జిల్లాలో గ్రామ, తాలూకా, జిల్లాసంఘములు స్థాపించవలయును.

2. 18 సం॥ లు మించిన (పురుషులు—స్త్రీలు) వ్యవసాయపుకూలీలు, సంఘనిబంధనలు, ఆశయములు అంగీకరించి, ఒకకాని చందా చెల్లించిన సంఘసభ్యులుగా చేర నర్హులు.

2. సంఘనిబంధనలు, ఆశయములు అంగీకరించి వ్యవసాయపు కూలీలు అభివృద్ధికొరకై పాటుపడదలచిన యితరులు 8 అణాలు సాలుచందా చెల్లించి, జిల్లాసంఘము అంగీకారమును పొందిన గౌరవసభ్యులుగా నెంచబడుదురు. అట్టివారు 5 % మించరాదు.

4. మార్చి 5 వ తేదిలోగా చేరిన సభ్యులుమాత్రమే రాబోయే జిల్లామహాసభలో పాల్గొనవర్హులు.

5. ఈదిగువ సభ్యులను జిల్లా కార్యసంఘముగా ఎన్నుకొనడమైనది.

అధ్యక్షులు: ఉంద్రు సుబ్బారావుగారు.

ప్రధానకార్యదర్శి: కొరపాటి పట్టాభిరామయ్య గారు.

సంయుక్త కార్యదర్శులు: నంబూరు శ్రీనివాసరావు గారు.

కాపూరి పట్టాభిరామయ్యగారు

గడ్డం మహాలక్ష్మి గారు.

బిట్రగుంట గ్రామ రైతుసంఘం

28-12-37 తేదీన బిట్రగుంటగ్రామంలో సాయంత్రం 5గం. లకు కామ్రేడ్ బి. శంకరయ్యగారు ఉపన్యసించుచు రైతుసంఘావసరములను ప్రజలకు తెలియజేసి రైతులువలన కష్టములను పోగొట్టుకొనుటకు సంఘము నకంటు వేరుసాధనమెద్దియుతేదని తెల్పిరి. తదుపరి అచ్చట 57 మంది రైతుసంఘ సభ్యులుగాచేరిరి. అప్పుడే యీ క్రిందివారిని సదరు గ్రామకార్య నిర్వాహకవర్గమునం దెన్నుకొనిరి.

కూరపాటి వీరారెడ్డి (అధ్యక్షుడు)

ఎంబేటి బాబురెడ్డి (కార్యదర్శి)

—సభ్యులు—

(1) కూరపాటి సుబ్బారెడ్డి.
(2) కూరపాటి పిచ్చిరెడ్డి.
(3) కేరూల పేరారెడ్డి.

కడనూతలగ్రామరైతుసంఘం

1-1-38 తేదీన కడనూతలగ్రామంలో రైతుసంఘ సభ్యులు 26 మందిచేరి సదరు గ్రామకమిటీకిగా యీక్రిందివారిని ఏకగ్రీవముగా నెన్నుకొనిరి.

డేగా వెంకరెడ్డి (అధ్యక్షులు)

భరణికోట లక్ష్మీనరసింహం (కార్యదర్శి)

—సభ్యులు—

(1) నల్లపరెడ్డి రామలింగారెడ్డి
(2) నారకూచి సోమయ్య
(3) డేగా చినవెంకురెడ్డి

ఎ. వి. కృష్ణయ్య

కావలితాలూకా రైతుసంఘ

ప్రధానకార్యదర్శి, బోగోలు.

ఆచంట రైతు గ్రామసంఘం

మా గ్రామంలో రైతుసంఘము కలదు. అందులో నెక్కంటి రామమూర్తి అనునాతడు కార్యనిర్వాహకసంఘసభ్యుడై యున్నాడు ఆయన వర్తకము చేయుచున్నాడు. 30-12-47 తేదీ రాత్రి సుమారు 12 గంటలవేళ కొందరుచోరులు ఆయనకొట్టులోవున్న చీటా, అపర్జాలు, రెండుసైకిళ్ళు, మొత్తం సుమారు రు 115/ విలువగల సామాను అపహరించియున్నారు. చీటా అపర్జాలు దొంగిలించుటచే ఆచోరులు కేవలము చోరులుకారనియు రైతు సంఘద్వేషులనియు తేలుచున్నది. ఇదివరలో సదరు రైతుసంఘకార్యాలయము లూటీ చేసిన వీరలుకూడా వీరే యనుట నిశ్చయం. సి. ఐ. డీ బాధలతోపాటు మా గ్రామంలో మాత్రం లూటీలబాధ మరొకటి అధికమయింది.

ఆచంట } పేరేప మృత్యుంజయ్యగారు.
1-1-38 } గ్రామరైతుసంఘ కార్యదర్శి.

(4 వ పేజీ తరువాయి.)

క్కింది. వరి బొంచుపేసి పోయింది. మొత్తంమూడు యెకరాలకు 9 బస్తాలే పండినాయి. ఊడుపు, కోతకు సహాయంగా పెట్టుకొన్న కూలీలకు యివ్వగా అతనికి మిగిలింది పంపుంపవడ్లు మాత్రమే. తానేమి తింటాడు. తీరువా ఏమి చెల్లిస్తాడు. మిగిలిన వడ్లు పాతర వేసుకొన్నాడు. తీరువా చెల్లించనన్నాడు. మునసబ్ వారంటుపై పాతరలోని వడ్లు జప్తుచేశాడు....

శ్రీరంగం యిపుడు కూలీ. నెలకు 1 బస్తా జీతమిస్తారు. అతని పొలం కూడా దున్ని పెట్టించుతాడు భూస్వామి. తన పొలంలో పడే కష్టానికంటే యిదే గిట్టుతుంది. కాని తెల్లవారుఝాము 4 గంటలకే పనికి పిలుస్తారు: రాత్రి 9 గంటల వరకు తెరిపి లేకుండా పని చేయించు కొంటారు.

జమీందారు 1 యకరం వేలంలో కొట్టివేయించుకొన్నా, మొత్తం మూడు యకరాలు యింకా అతని స్వాధీనంలోనే వుంది. క్రిమినల్ కేసు పెడతానని బెదిరించి కూడా ఎస్టేటువారు ఆ చవటి పొలంలో తమకేమీ ఆదాయం రాదని గ్రహించి వూరుకొన్నారు. తక్కిన బకాయీలు డిక్రీలు పొంది కూడా, గవర్నమెంటు జరిమానా రెండువందలు జప్తుకు లోబడి "ఎవరు వేలం పాడుతారు ?," అని వూరుకొన్నారు. ప్రభుత్వం కిందటి సంవత్సరం తీరువా చెల్లింప నిరాకరించాడని జరిమానా జప్తును పైకి తెచ్చింది. వేలం పెట్టారు. కాని రైతు లెవరూ పాడరు గదా. వడ్డీ వ్యాపారులు పాడటానికైనా అటు జమీందారీ బకాయి 6 సంవత్సరాలది వుంది. భూమి శిస్తు బకాయికి భూమిపై రాబట్టుకోడానికి వీలుంటుందని వారిభయం.

ఈ సంవత్సరం తీరువా కూడా చెల్లించ లేదు శ్రీరంగం. మిగిలిన వడ్లుకాస్తా యెచటనో దాచుకొన్నాడు. మునసబు వారంట్లు తెచ్చాడు, కాని ఏమీ చరాస్థి పూరి గుడిసెలో దొరకలేదు. కారాలు మిరియాలు నూరారు ఉద్యోగులు. మనవాడి తిరస్కారపూర్వకమైన చిరునవ్వు జవాబు. "ఏమండీ ! 3 యకరాలకు 8 బస్తాలైనా పండలేదు. నేనేమి తినేది— మీ కేమిచ్చేది. పంట పండలేదని వ్రాసి రెమిషన్ తెప్పించండి."

తహసీల్దారు ఏమంటాడో అని వానిన భయం కొలదీ, నిజాన్ని వ్రాయడానికే వెరుస్తారు ఉద్యోగులు. ఏమైనానా భూమికి వారంటు తెస్తే పండలేదని ఋజువు అవుతుందని భూమిని జప్తు చేయలేదు.

ఈ లోగా రాజకీయంగా ఎన్నో మార్పులు జరిగాయి. కాంగ్రెసు మంత్రిపదవులు స్వీకరించింది. రైతులంతా ఉవ్విళ్ళూరుచున్నారు తమకెంతో మేలు చేకూరుతుందని. ఇతర రాష్ట్రాలలో మక్తా బకాయీలు రద్దుచేశారని విన్నారు. మారుటోరియం బిల్లు వెనక్కిపోయినా ఋణపరిష్కారచట్టం కొరకు ఎదురుచూస్తున్నారు.

పత్రికల్లో బిల్లు పడిందనే సరికి శ్రీరంగం ఎంతో సంతసించాడు. కాని ఆదేమి షరతు ! జమీందారీ మక్తాల బకాయీలు 1945-46 ఫసలీలు చెల్లించిననే రద్దు అట. ఏ యేడాది కా యేడు శిస్తు చెల్లించని తాను, రెండేళ్ళ బకాయి యెలా చెల్లించుతాడు. ఈ జప్తులన్నీ పోతే పొలం అమ్మివేసి చిన్న దుకాణం పెట్టుకుందామను కొన్నాడు. రెండేళ్ళ బకాయి తీర్చడానికి తనకు అప్పు యెవరిస్తారు ? కాంగ్రెస్ ప్రభుత్వాని కొచ్చినా జరిమానాల వసూలు అమలు జరుపకుండా ఆపివేశారేగాని అసలు రద్దు చేయలేదు. ఇదివరకు మాత్రం ప్రభుత్వం అమలు జరుప గలిగింది గనుకనా.

అయితే కాంగ్రెసు ప్రభుత్వం తయారు చేసిన బిల్లు తనకూ, తనవంటి శిస్తు చెల్లించలేని బీదరైతులకు జమీందారీ బకాయీల విషయమై చేసిన మేలు ఏమిటి ? తానివ్వాలిసిన బకాయి రద్దుకాదే ? జమీందారులకు రెండు సంవత్సరాల బకాయి, గ్యారంటీ చేస్తూందే ? తాను ఎప్పటివలే జప్తులూ, వారంటులతో అవస్థపడుతూ వుండాలిసిందేనా. తాను పండించిన పంట తనకు తగ్గదనే భయంతో, దినదినగండం బ్రతుకూ యిలా తెల్లవారిసిందే ! తన కాంగ్రెస్—తన ప్రభుత్వం అని మురిసిన గవర్నమెంటు చేసిన చట్టం, తనబోటి చెల్లించలేనివారి అప్పులు బకాయీలు అలాగా వుంటాయా అనే ప్రశ్నలు శ్రీరంగం మనస్సులో తుపానులాగా చెలరేగాయి.

మరి అతని బకాయిలు రద్దుకావా ?

దేశానికి మేమూ పాటుబడతాం!

విద్యార్థి ఉద్యమానికి ఆటంకాలెందుకు?

శ్రీ వల్లభనేని నారాయణదాసు

మన దేశంలో ప్రస్తుతం ప్రజలు నైతికంగానూ ఆర్థికంగాను రాజకీయంగాను వృద్ధిగాంచి ఆదర్శప్రాయులై జీవించడానికి పనిచేయుచున్న యువజనోద్యమాలలో విద్యార్థియుద్యమం ఒకటి ఇప్పుడిప్పుడే తలెత్తుతూవున్నా ఎప్పటికైనా యీ విద్యార్థియుద్యమం ప్రాధాన్యం వహించక తప్పదు. నేటివిద్యార్థులు రేపు పౌరులనుకున్నారా! అందుచే విద్యార్థులు ప్రజలయొక్క వెనుకటిపరిస్థితులను వర్తమానకాలమందలి పరిస్థితులను అవగాహనము చేసికొని భావికాలమందు తమకు (కాబోవు పౌరులకు) వలసిన పరిస్థితులకుగల తారతమ్యమును గుర్తించాలి. అంటే యిప్పటిపరిస్థితులను తారుమారు చేయాలన్నమాట. అందులకై అన్ని సంఘాలూ పనిచేస్తూవున్నాయి కాని అన్నింటి కంటె ఎక్కువ బాధ్యత విద్యార్థులమీద కలదు. నిజంగా మనదేశంలో నూటికి పదిమందైనా చదువుకున్నవారు లేరు. యింకనూ చదువు వృద్ధి కావాలంటే యిప్పటి విద్యావిధానం అందుల కనుకూలంగా లేదు. ప్రజలను నిరుత్సాహులను చేయుచున్నది. యిప్పటికే కొన్ని కోట్లమందికి తినుటకు తిండిలేక కట్ట గుడ్డ లేక చేయటానికి పనిలేక మలమల మాడుచున్నారు. అట్టి సందర్భంలో చదువుకుంటే ఏమైనా జీవనోపాయం లభించుతుందేమోనని పేరాసతో తలిదండ్రులు ఆకలిని చంపుకొని ఒక పూటతిని మరియొకపూటతినక ఉన్న ఆస్తులనమ్ముకొని మేని చిన్నం బంగారంకూడా ఉంచుకోకుండా వత్సరములెన్నో గడిపి పిల్లలను స్కూళ్లకు పంపితే వారియాసలడియాసలై పోతున్నాయి. ఏమంటే భరించలేని జీతాలను కట్టుకుంటూ రాత్రింబవళ్ళు శ్రమపడి చదువుచూ ఉపాధ్యాయుల నిర్బంధాలకు గురియై పరీక్షాపిశాచంలో యేటేటా సుడిగుండాలలో మునిగిపోవుచూ యెట్లో దరిజేరగల్గినా నిరుద్యోగపిశాచము నోరుతెరచుకొని కబళించిచప్పరించుచున్నది. ఉన్నయాస్తులమ్ముకొనుటచే తినుటకు తిండిలేదు. తలిదండ్రులు వృద్ధులు పేగులంటుకొనిపోయి కదలలేక పడియుంటే తన పోషణకే తాన సమర్థుడైన యీ గ్రాడ్యుయేటు తలిదండ్రులనెట్లు పోషించగలడు? పరీక్షాఫలితాలూ కాలీయగునుద్యోగాలూ అన్నీ నాలుగుడబ్బులున్నవానికే అందుబాటులో ఉన్నాయి. కాని నిర్భాగ్యులగు విద్యావంతులకేమీ గతి లేదు. విద్య జీవనోపాధికొరకే యని తలంచి యున్నదెల్ల ధారపోసి విద్య నేర్చినవారి గతి యిట్లుంటే యిక ప్రపంచ పరిజ్ఞానంకోసరం విద్యాభ్యాసము దుర్లభమౌతుంది. నిర్బంధోచిత విద్యావిధానం అమలులోకి రానంతవరకూ దారి లేదు. ఈ పరిస్థితుల్లో ప్రస్తుత విద్యార్థుల పరిస్థితులు చాలా హీనంగా ఉన్నాయి. విద్యార్థిసంఘాలు స్థాపించడం ప్రమాదకరముగా ఉన్నది. సామ్రాజ్యవాదం విజృంభించాలంటే ప్రజలలో విద్యావ్యాప్తి దానికి ప్రబలశత్రువు. అందుచే బానిసదేశాలలో విద్యావ్యాప్తికెన్నో ఆటంకాలు ప్రభుత్వం కల్పిస్తుంది. అందుకనే మన బ్రిటిషుప్రభుత్వంకూడా అవసరమైతే అన్ని కళాశాలలూ మూసివేయడానికి తగిన నిర్బంధశాసనాలను తయారుచేసికొని కూర్చున్నది.

మద్రాసు ఎడ్యుకేషనల్ రూల్సులో 8వ అధ్యాయం ఉపాధ్యాయులయొక్క విద్యార్థులయొక్క సర్వాధికారములను బంధించుచున్నట్లుగా ఉంది. ఆశాసనాన్ని ప్రయోగిస్తే అంతా బంద్. కదలటానికి మెదలటానికి వీలులేదు. అందుచే యిపుడేర్పడి పనిచేస్తూఉన్న విద్యార్థిసంఘాలకూ విద్యార్థులకు నిర్బంధాలేకాని స్వేచ్ఛలేదు. మనకు సంపూర్ణస్వాతంత్ర్యం కావాలి. అందుకు మనం కనీసపుపౌరహక్కులను గూడా ముందు సంపాదించుకోకపోతే ఎందులకూపనికిరాము. కాంగ్రెసుఎలక్షనులో అన్నివిధములా స్వాతంత్ర్యం (వాక్స్వాతంత్ర్యం, పత్రికాస్వాతంత్ర్యం, సభాస్వాతంత్ర్యం) మీకు ప్రసాదిస్తామని ప్రచారం చేసి గద్దెనెక్కి అమలులోవున్న నిర్బంధాలను ఏమాత్రం తొలగించలేకుండా ఉంది. సామ్రాజ్యవాద ప్రభుత్వం దాచిపెట్టిన ఆయుధాన్ని 8వ అధ్యాయాన్ని ఇంకా యెందుకు ఉపసంహరించుకోరు. తమకు తెలియకనా? కాదు గద్దెక్కినతరువాత సంచీసాగరం నిబ్బందీ అంతా చూసుకొంటూ వుంటారా. అందులో మన రాజగోపాలాచారిగారు కూడా అంత అప్రమత్తులై వుంటారా? కాదు ఎప్పటికీకాదు. యిప్పుడే సి. ఐ. డీ లను విద్యార్థిసంఘాలమీద దాడి పంపడంతో అందరికీ విద్యార్థులందరూ ఏమరిపాటుతో వుండకుండా సత్వరమే ఉద్యమాన్ని బలపరచాలి. రేపు మనగతి ఆలోచించాలి. దేశముయొక్క అన్ని పరిస్థితులూ యువజనులైన విద్యార్థులమీదనే ఆధారపడియున్నవి. యెంతకైనా విద్యార్థులు సమర్థులు విద్యావిధానం పూర్తిగా మారటానికీ ప్రయోజనకారియగు వృత్తివిద్యను నిర్బంధోచిత కార్యక్రమంతో అమలులోనికి తీసుకురావడానికి విద్యార్థులు పూనుకోవాలి. విద్యార్థులన్యాయమగు పోరాటాన్ని ప్రభుత్వం గుర్తించాలి యిపుడిపుడే సర్వతోముఖంగా విజయోపహారాల నందుకొంటూ వ్యాపిస్తూ ఉన్నది. విద్యార్థులు రాజకీయాల్లో పాల్గొనడం అంటే సర్వసమ్మతమైనది ప్రభుత్వంమాత్రం అందుకు వ్యతిరేకంగా ఉన్నది. మాట్లాడితే సోషలిజం అంటారు. కమ్యూనిజం అంటారు. భవిష్యత్కాలంలో తమకూ ప్రజలందరికీగూడ క్షేమంకలగటానికీ అందరికీ సుఖమైనజీవనోపాధీ విద్య, మానవత్వం యివన్నీ కలగాలనియే విద్యార్థుల యాశయం అందులకై అట్టి అభివృద్ధిని ప్రసాదించడానికి యేపార్టీ కార్యక్రమం సమర్థమో ఆ కార్యక్రమాన్ని విద్యార్థులు శిరసావహిస్తారు. అది సోషలిజమనండి.శాంతిస్థాపకమగు పార్టీయనండి. భోగభాగ్యములను కొట్టకొలంది ప్రజల కష్టఫలితాన్ని తమయింట్లో దాచుకొన్న వారికి దౌర్జన్యపూరితమగు మహాపిశాచములా కన్పడనీయండి. అట్టి ప్రజాసౌఖ్యదాయకమగు సంస్థకు సర్వత్యాగము విద్యార్థులు చేయడానికి సంసిద్ధులుకండి.

స్త్రీలు—రాజకీయాలు

(3 వ పేజీ తరువాయి)

గారు చెప్పుట కడుశోచనీయము. స్త్రీలు ఆర్థిక, రాజకీయాలలో పాల్గొననిదే సాంఘికసమస్యలను పూర్తిగా పరిష్కరింపజాలరు. దేశంలో సగభాగం స్త్రీలుండగా, వారినందరిని రాజకీయరంగమునుండి దూరం చేసి కేవలం సాంఘిక, విద్యావిషయాలలోనే నిమగ్నలు కావలెననిచెప్పడం దేశంయొక్క పురోభివృద్ధికి ఎంతమాత్రం తోడ్పడజాలదు. సంఘంలో సర్వతోముఖమైన అభివృద్ధికావలెనంటే స్త్రీలుకూడ అన్నికార్య రంగాలలోను పనిచేయాలి. అపుడే స్త్రీల అభివృద్ధి, దేశాభివృద్ధి కలుగగలదు. భారతనారీమణి వంటయింట కుములుచున్నంతకాలం ఆమెకు మోక్షం లేదు. ఏనాడు స్త్రీలందరు తీవ్రమైన రాజకీయ పోరాటంలోనికి దుమికి పనిచేయుదురో ఆనాడే తమ హక్కులను పొందగలుగుదురు. స్త్రీజనాభ్యుదయమును కోరు రాజకుమారి అమృతకౌరువంటి విశాలభావోపేతలుకూడ ఇట్టి దృక్పథమును వెల్లడించుట ధనిక మానసికతత్వాన్ని స్పష్టంగా నిరూపిస్తున్నది.

మధ్యరాష్ట్రప్రధానమంత్రి ఖరేగారు అఖిలభారత మహిళాసభలో ఉపన్యసిస్తూ మహిళాఉద్యమాన్ని తీవ్రతరం చేయకూడదని ఉపదేశం చేశారు. పాపము వీరు కాంగ్రెస్ సభాపక్షాన్ని మంత్రివర్గాన్ని స్వీకరించామనే మాటమరచిపోయారు. స్త్రీ పురుషభేదాన్ని గమనించకుండ అందరికి సమానావకాశాలు కల్పించడానికి అఖిలభారత కాంగ్రెస్‌మహాసభ కరాచీలో తీర్మానంచేసింది. స్త్రీలుకూడా తమ పౌరసత్వపు హక్కులకోసం కృషిచేయడం వీరిదృష్టిలో అతివాదమైనది. స్త్రీలను తమ స్వంతఆస్తిగా భావించి, తమ ఇచ్చవచ్చినచొప్పున ఉపయోగించుకోవాలనీ, తమకంగీకారమైన హక్కులనుమాత్రమే ప్రసాదింతుమనియు, తమకిష్టమైనంతవరకూ స్వాతంత్ర్య మిచ్చెదమనియు అభిప్రాయపడుట కేవలం వెర్రియూహ.

స్త్రీలందరూ తమకు చెందవలసిన సంపూర్ణమైన హక్కులను పొందడానికి గట్టిగ పూనుకోవాలి. అఖిలభారతస్త్రీజనానికి సంబంధించిన సమస్యల పరిష్కరించుటకు ఒకమహాసంఘము ఏర్పడాలి. ఈ మహాసంఘము భారతమహిళామణులను రాజకీయరంగము నుండి వెనుకకు తరుమక, తీవ్రపోరాటములో ఉరుకునట్లు ప్రోత్సహించాలి. కేవలం సంస్కరణాలతోనే తృప్తినొందక సమగ్రమైన మార్పును కలుగచేయడానికి ప్రయత్నించాలి.

కొండపర్వ పేదరైతులకు సహాయ మొనర్పుడు.

కాంగ్రెసువారు ఎన్నికలలో నెగ్గినవెనుకాతే జమీందారులు మొఖాసాదార్లు తమ గ్రామములలోని రైతులను అనేకవిధముల నిర్బంధింపుచున్నారు. రైతులను నిర్బంధించుటకుగల కారణము వారు కాంగ్రెసునకు వోటిచ్చి కాంగ్రెసు మంత్రిత్వము స్థాపించుటకు సహాయమొనర్చినందుకే.

కాంగ్రెసు మంత్రులు త్వరలో క్రొత్త శాసనములను చేసి జమీందారీ మొఖాసాగ్రామముల రైతులకు కొంత సౌకర్యము చేయగలరని ఎంచి ప్రజలకు కాంగ్రెసు వారు సహాయ మొనర్పుటలోగానే పూర్వము నుండియూ తమ చేతులలో శాసనసభలనుంచుకొని సాగించుచున్న నిరంకుశ ప్రభుత్వమును కూలద్రోసిన యీ జమీందారీ మొఖాసా రైతులను సాధించవలెననే దురుద్దేశముతో రైతులను అనేకవిధముల బాధించుచున్నారు.

అనేకవిధముగ బాధపడుచున్నవారే తిరువూరు తాలూకా కొండపర్వం రైతులు. యీ కొండపర్వ గ్రామమునకుగల 6000 యకరముల విస్తీర్ణమునందు రైతుల క్రిందవుండి సాగుచేయుచున్న భూమి సుమారు 600 యకరములు మాత్రమే. ఆ భూమి అయినను సకాలములో దున్నుకొనుటకు అచటి రైతులందరు మొఖాసాదారుని, సొంతకమతము భూములన్నియూ సాగు అగువరకూ వారికి కావలసిన అన్ని విధముల వెట్టిపనుల చేయించుకొనుచుండుటచే సకాలములో తమ భూములను సాగుచేసుకొని, పంటలను పండించుకొనుటకు కూడా వీలులేక అనేక బాధలు అనుభవించుచున్నారు.

రైతుల స్వాధీనములలోయున్న భూములకైననూ రైతులపేరట పట్టాలుయివ్వక యిచ్చిన శిస్తులకు రశీదులు యివ్వక మొఖాసాదారుకు కోపము వచ్చినప్పుడెల్ల రైతుల స్వాధీనములోయున్న భూములను మొఖాసాదారు తమ స్వంతకమతములో కలుపుకొని ప్రజలను అనేకవిధములుగా బాధించుచున్నారు.

ఇట్లెంతో కాలమునుంచి బాధపడుచున్న కొండపర్వ రైతుల భూములకు పట్టాలు యివ్వక పూర్వము నుండి రైతులు అనుభవించుచున్న హక్కులను తొలగించవలెనని మొఖాసాదారుడు చేయుచున్న ప్రయత్నములకు రైతులు ఒప్పుకొననందున యిప్పుడు ఆ గ్రామములోనివారిపై అక్రమముగా 26 మందిపైన పోండు కేసు, 11 మందిపైన ఫారెస్టు కేసు, 3 మందిపైన సమ్మెరీదావాలు, ముగ్గురిపైన ఫారెస్టువాచరులు నరికినారనియు ఇట్లు అనేక కేసులను బనాయించి ఆ పేద రైతులను హింసించుచున్నారు.

పూర్వమునుండియు దుర్భర దారిద్ర్యముచే కృంగియున్న యీ పేదరైతులు మొఖాసాదారు పెట్టుచున్న యీ అక్రమపు కేసులలో తిరిగి తమ హక్కులను రక్షించుకొనుటకుకూడా శక్తిలేకయున్నారు. కాన వారి హక్కులను రక్షించుటకొరకు ప్రజలందరు తమకుతోచిన ధనసహాయము యితరసహాయము లను కూడా చేయగోరుచున్నాము.

ఇట్లు,

కాట్రగడ్డ వెంకటనారాయణరావు. M. L. A.

పేట బాపయ్య.

అధ్యక్షులు

పశ్చిమ కృష్ణాజిల్లా కాంగ్రెసుసంఘం.

చలసాని వాసుదేవరావు.

ప్రధాన కార్యదర్శి

ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం,

సుంకర సూర్యనారాయణ.

ప్రధానకార్యదర్శి

కృష్ణాజిల్లా రైతుసంఘం

31—12—37, బెజవాడ.

కోవూరుతాలూకా రైతుసంఘం

నెల్లూరు జిల్లా కోవూరుతాలూకా రైతుకార్యనిర్వాహక వర్గ ప్రథమ సమావేశము అల్లూరు చిత్రికోటంలో శ్రీ డెంటు అధ్యక్షతక్రింద సమావేశమై యీ దిగువ తీర్మానాలు గావించారు.

(1) ఫారెస్టు పంచాయతియెలక్షన్ రంగుపెట్టెలద్వారా గ్రామములో యుక్తవయసువచ్చిన అందరికి వోటింగుహక్కు వుండవలసినదిగాను కూలీలపట్టము 5 సంవత్సరముల అనుభవము మూడుసంవత్సరములుగా మేపుకొనుటకు హక్కువుండవలసినదిగా కోరుచున్నాం.

(2) మదరాసు గవర్నమెంటువారు మద్యపాన నిషేధమును అభినందించుచూ యీ సంవత్సరము నెల్లూరుజిల్లాను తీసుకరావలెనని కోరుచున్నాము

(3) విదేశీబియ్యము ఒడ్లు దిగుమతి సుంకములు యెక్కువగా వేసి యీదేశపు పంటకు పూర్తిరక్షణ యివ్వవలసినదిగా కోరుచున్నాము.

(4) గోగుపల్లిగ్రామమును తనకాల్వాంకులో కలిపి అక్కులు గోగులపల్లికికూడా యివ్వవలసినదిగా కోరుచున్నాము

(5) నెల్లూరుజిల్లాను తుంగభద్రప్రాజెక్టులో చేర్పవలసినదిగా కోరుచున్నాము.

(6) ప్రతియుక్తవయసువచ్చిన స్త్రీకి పురుషునకు వోటింగుహక్కు కలుగ చేయుటకు యిండియా చట్టములో వీలగును గాన మదరాసు మంత్రివర్గమువారు అందరికి వోటింగు హక్కు కలుగ చేయవలసినదిగా కోరుచున్నాము.

(7) ప్రతి గ్రామమున పంచాయతీలు యేర్పాటు చేయించి సివిల్ క్రిమినల్ యావత్తు పంచాయతీల వశము చేయవలసినదిగా కోరుచున్నాము.

(8) అన్ని భూములు ఒకేయంటునుంచి సమాన పద్ధతిమీద పారుదల యేర్పాటు చేయవలసినట్లు ప్రభుత్వమును కోరుచున్నాము.

(9) బుట్టకాగొల్లు ఆమలూరు ఫారెస్టుకలసివున్నందున బాధపడుచున్నారు గాన వేరు చేయవలసినది.

(10) రుణపరిష్కారచట్టము సెలక్టుకమిటీవారు తే 1-1-32 ది నుంచి 5 వంతులు వడ్డీయివ్వనక్కరలేదను క్లాజును తీసివేయవలసినదిగా శాసనసభను కోరుచున్నాము.

(11) యిరిగేషనుకాని పైర్లు ఆల్లూరులోచేరి రెండో కారుకు నీళ్లయివ్వమని పిల్లి పెసర నీలాను సత్తువపైర్లకు నీళ్లుయివ్వవలసినదిగా కోరినాము.

బి. శేషయ్యనాయుడు

ప్రెసిడెంటు.

గ్రామ మహిళా సంఘం

కృష్ణాజిల్లా కోకిరపల్లిగ్రామములో 55 గురు స్త్రీలు సభ్యులుగా చేరి, 15 12 37 వ తేదీ సుమారు 30 మంది సభ్యులు సమావేశమై గ్రామ మహిళాసంఘము నకు శ్రీమతి పోలవరపు వెంకట్రామమ్మగార్ని అధ్యక్షురాలుగను శ్రీమతి వీరమాచనేని చిలకమ్మగారిని కార్యదర్శిగను ఎన్నుకొనిరి.

ఇట్లు

నల్లభనేని సీతారామమహాలక్ష్మమ్మ

ఫ్యాక్టరీలో ప్రమాదము

3-1-38 న తెనాలి శాంతి రైసుమిల్లులో ఒక ప్రమాదము సంభవించింది. తోట లక్ష్మయ్య అనే కూలికి కనుబొమమీద, ఎదురొమ్ముమీద, బాగా దెబ్బలు తగిలినవి. కాలు చేతులుమీద చిన్న దెబ్బలు తగిలినవి. మెషిన్ స్టార్టుచేయడానికి అకూలి చక్రాన్ని త్రిప్పడానికి కడ్డీలపైకెక్కి లోక్కుచుండగా హఠాత్తుగా మెషిన్ స్టార్ట్ అయింది. చాల ప్రమాదావస్థలో నున్నాడు. స్థానిక కార్మికనాయకులు పరిస్థితులు విచారించి, ఫ్యాక్టరీ ఇనస్పెక్టరుకు, లేబరు కమిషనరుకు రిపోర్టు పంపుచున్నారు.

యస్. నారాయణస్వామి.

ఆర్గనైజర్, యం. యస్. యం.

ఎంప్లాయీస్ యూనియన్

తెనాలి.

ఆంధ్రరాష్ట్ర ఫారెస్టుమహాసభ.

జనవరి 19వ తేదీలో కంభంలో జరుగును.

ఆచార్యరంగాగారు అధ్యక్షులు.

(అఖిల భారత కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు)

శ్రీ గాడిచెర్ల హరిసర్వోత్తమరావుగారు

ప్రారంభోపన్యాసకులు.

ఇట్లు,

కందుల ఓబులరెడ్డి

సమావేశకుడు.

★ నవశక్తి. ★

సంవత్సర చందా	3—0—0
అర్ధ సంవత్సరం	1—10—0
విడి ప్రతి	అణా.

మేనేజర్, నవశక్తి—రాజమండ్రి

Printed by V. Suryanarayana Sastry at Srinivasa Press
and Edited and Published by M. Annapurniah } Rajahmundry.

END OF VOLUME